
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
మంగళవారం 25 మార్చి 2025



'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ముద్రితమైన కూపన్లను డ్రా తీసే కార్యక్రమం సోమవారం జరిగింది. గన్నవరం మండలం వెదురుపావులూరులోని విజయవాడ యూనిట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు విచ్చేసి కూపన్ల డ్రా తీశారు. మొదటి ముగ్గురు విజేతలకు ఆయనే స్వయంగా ఫోన్‌చేసి అభినందనలు తెలిపారు. ఆంధ్రజ్యోతి విజయవాడ యూనిట్ మేనేజర్ వేమూరి మురళీకృష్ణ, ఏపీ సెంట్రల్ డెస్క్ ఇన్‌చార్జి టి.సురేష్, ఏజీఎం (యాడ్స్) తోటకూర రామకృష్ణ, ఏజీఎం (సర్క్యులేషన్) శ్రీనివాసులు, పలువురు ఏజెంట్లు పాల్గొన్నారు.

● లక్కీ డ్రా



వివరాలు 6లో..

వంతెన.. ప్రమాదం అంచున..

● రెయిలింగ్ లేక శిథిలావస్థకు చేరి అవస్థలు



చల్లపల్లి నియోజకవర్గం కోడూరు మండలంలోని గంగానమ్మ ఆలయం వద్ద ఉన్న ప్రధాన పంటకాల్వపై వంతెన దుస్థితి ఇది. వంతెనకు ఇరుపక్కలా రెయిలింగ్ విరిగి శిథిలావస్థకు చేరింది. నిత్యం భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ వంతెనపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి వచ్చే జాతర నాటికైనా వంతెన నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.

- కోడూరు, ఆంధ్రజ్యోతి

మెరక పేరిట మేసేస్తున్నారు

మచిలీపట్నం నియోజకవర్గంలో డ్రెయిన్లపై ఉన్న ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్న మునిసిపల్ అధికారులు.. డ్రెయినేజీ భూముల ఆక్రమణల విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల నుంచి మట్టి, బుసకను తవ్వి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నా, రాత్రి 10 గంటల సమయంలో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా బుసకను తరలిస్తున్నా, తెల్లారేసరికి ఎక్కడి వాహనాలను అక్కడ దాచేస్తున్నా చోద్యం చూస్తున్నారు. ప్రతిపక్ష నాయకులతో కుమ్మక్కైన కొందరు అక్రమార్కులు ఈ దందాను యథేచ్ఛగా నడిపిస్తున్నా పట్టించుకునేవారు లేరు.

మచిలీపట్నంలో యథేచ్ఛగా భూ ఆక్రమణలు

ప్రభుత్వ భూముల్లోని బుసక అక్రమ తవ్వకాలు

- అధికారులు అడ్డుకుంటున్నా బెదిరింపు ధోరణి
- ఎవరికీ అనుమానం రాకుండా రాత్రివేళ తవ్వకాలు
- తెల్లారేసరికి అంతా గప్‌చుప్
- స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా స్పందన శూన్యం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మచిలీపట్నం సౌత్ మండలం రుద్రవరం పంచాయతీలో మచిలీపట్నం-చిన్నాపురం రహదారి పక్కనే బొంబాయి కాల్వ పేరుతో డ్రెయినేజీ భూమి ఉంది. ఈ భూమిని కొందరు అక్రమార్కులు కొనుగోలు చేసినట్లుగా పత్రాలు సృష్టించారు. గతనెల చివర్లో ఈ ప్రభుత్వ భూమిలో బుసకతో మెరక పనులు ప్రారంభించారు. రెవెన్యూ అధికారులు పరిశీలించి పనులను అడ్డుకున్నారు. డ్రెయినేజీ విభాగం అధికారులతో మాట్లాడి ఆ భూమి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకున్నారు. అక్రమార్కులు కొంతకాలం పనులు నిలిపివేశారు. అలాగే, చిన్నాపురం మత్స్య సహకార సంఘం ఆధీనంలో చిన్నాపురం శివారులోని పాటిమీద గ్రామం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల నుంచి మట్టి తోలకాన్ని ప్రారంభించారు. చిన్నాపురం శ్మశానవాటిక మెరక పనులకు ఈ మట్టిని వినియోగిస్తామని చెప్పారు. కానీ, అలాకాకుండా ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న రుద్రవరంలోని డ్రెయినేజీ పోరంబోకు భూమిని మెరక చేస్తున్నారు.



శివగంగ గుడి సమీపంలో ఓ వెంచర్‌కు మెరక (ఇన్‌సెట్‌లో) రుద్రవరంలో డ్రెయినేజీ భూమిలో మెరక పనులు

మైనింగ్ అధికారులు దాడులు చేసినా..

నార్త్ మండల పరిధిలోని మంగినపూడి, తపసిపూడి, కరగ్రహారం, మేకావానిపాలెం, గోపువానిపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ భూములు, సముద్రతీరం వెంబడి ఉన్న బే ఆఫ్ బెంగాల్ భూముల నుంచి బుసకను ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తుండటంతో ముడా అధికారులు పరిశీలనార్థం వెళ్లారు. అక్రమార్కులు వారిపై దౌర్జన్యానికి దిగారు. దీంతో ముడా అధికారులు వెనుదిరిగారు. బుసక రవాణా అధికం కావడంతో ఇటీవల మైనింగ్ అధికారులు మిగతా 6లో..

అమెరికాలో గుడివాడవాసి ఆత్మహత్య

పదేళ్ల కిందట అమెరికాకు..

- కష్టపడి చదివి.. ఉద్యోగంలో స్థిరపడి..
- అకస్మాత్తుగా బలవన్మరణం



కొల్లి అభిషేక్ (ఫైల్)

గుడివాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకు చెందిన యువకుడు సోమవారం అమెరికాలో ఆత్మహత్య చేసుకున్నాడు. గుడివాడ మండలం దొండపాడు గ్రామానికి చెందిన కొల్లి శ్రీనివాసరావు, లక్ష్మీశేషకుమారికి కవల పిల్లలు. శ్రీనివాసరావు గుడివాడలో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. కుమారులు కొల్లి అరవింద్, అభిషేక్ చిన్నప్పటి నుంచి కష్టపడి చదివేవారు. దీంతో మధ్యతరగతి కుటుంబమైనా శ్రీనివాసరావు పిల్లలిద్దరినీ చదివించారు. అప్పులుచేసి మరీ చిన్న కుమారుడు అభిషేక్‌ను పదేళ్ల కిందట ఎంఎస్ చదివేందుకు అమెరికా పంపారు. మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి అమెరికాలోనే మంచి ఉద్యోగం సంపాదించాడు. అమెరికాలో స్థిరపడిన భారత సంతతి అమ్మాయితో ఏడాది క్రితం కులాంతర వివాహమైంది. వారి కష్టానికి ఫలితంగా ఇద్దరూ ఉద్యోగాలు సాధించారు. తల్లిదండ్రులకు చేదోడుగా నిలిచారు. వివాహాలు కూడా కావడంతో కుటుంబమంతా ఆనందంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో పెద్ద కుమారుడు అరవింద్‌కు భార్యతో మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఈ సమయంలో అన్నకు తమ్ముడు అభిషేక్ అండగా నిలిచాడు. తనతో పాటు అమెరికా తీసుకెళ్లి మంచి ఉద్యోగం కల్పించాడు. ఎంతో బాధ్యతగా, కలివిడిగా ఉండే అభిషేక్ ఒక్కసారిగా ఆత్మహత్య చేసుకోవడం అందరినీ విస్మయానికి గురిచేసింది. అయితే, అభిషేక్ ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. అమెరికా నుంచి దర్జాగా వస్తాడనుకున్న కొడుకు శవమై వస్తుండటంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

మందుల మాయ

ఉమ్మడి కృష్ణాలో విచ్చలవిడిగా నకిలీ మందుల మాఫియా

ఉత్తరాదిలో తయారు.. విజయవాడకు సరఫరా

- ఓ మాజీమంత్రి అనుచరుడి ఆధ్వర్యంలో వ్యాపారం
- మందుల షాపుల్లో లెక్కకుమించిన సరుకు
- నిషా కలిగించే మందులు యువతకు విక్రయం
- తెలియక బానిసలవుతున్న అమాయకులు
- అమ్మిన మందులకు కనిపించని బిల్లులు



నిత్యం అనేక రకాల రోగాలకు, రుగ్మతలకు మనం వాడుతున్న మందులు మంచివేనా? 'ఆపరేషన్ గరుడ'లో భాగంగా మందుల షాపుల్లో సోదాలు నిర్వహించిన ఔషధ నియంత్రణ మండలి అధికారులు అనేక రకాల నకిలీ మందులను గుర్తించారు. ఉత్తరాదిలో గుట్టుచప్పుడు కాకుండా తయారవుతున్న నకిలీ మందులను ఓ మాజీమంత్రి అనుచరుడి కనుసన్నల్లో బెజవాడకు తెప్పించి విక్రయాలు జరుపుతూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు మందులను సరఫరా చేసే ఏజెన్సీలు విజయవాడలో కేంద్రీకృతమై ఉన్నాయి. రెండు జిల్లాల్లో మందుల షాపులను నిర్వహిస్తున్న యజమానులు ఇక్కడి నుంచి సరుకును తీసుకెళ్తుంటారు. ఇలా మందులను సరఫరా చేస్తున్న కొంతమంది బ్రాండెడ్ కంపెనీల పేర్లను పోలి ఉన్న నకిలీ మందులను రప్పించుకుంటున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఇబ్బడిముబ్బడిగా తయారవుతున్న నకిలీ మందులను విజయవాడకు రప్పించుకుని షాపులకు సరఫరా చేస్తున్నారు. ఈ నకిలీ మందుల్లో నార్కోటిక్ సైకోట్రోఫిక్ మందులు ఉంటున్నాయని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఎన్ఆర్ఎక్స్ మందుల్లో మొత్తం 41 రకాలు ఉన్నాయని ఔషధ నియంత్రణ మండలి అధికారులు చెబుతున్నారు. వాటిలో సగం వరకు నకిలీ మందులు మార్కెట్‌లో చెలామణీ అవుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ఇలా ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చిన నకిలీ మందుల గుట్టును ఇంతకుముందు ఔషధ నియంత్రణ మండలి అధికారులు, విజయవాడ పోలీసులు సంయుక్తంగా ఛేదించారు. అల్లాసెట్ మందు బిళ్లల అమ్మకాలు తగ్గిపోతుండటంతో జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ పేరుతో నకిలీ మందుల అమ్మకాలు జరుగుతున్నాయని ఆ సంస్థ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఔషధ నియంత్రణ మండలి అధికారులు వివిధ దుకాణాల్లో సోదాలు నిర్వహించి నకిలీ అల్లాసెట్ మందులను గుర్తించారు. ఆ తర్వాత ఒక్కో లింక్‌ను ఛేదించుకుంటూ వెళ్లిన పోలీసులకు అసలు మూలాలు ఉత్తరాఖండ్‌లో ఉన్నట్టు ఆధారాలు లభించాయి.

మాజీమంత్రి అనుచరుడి కనుసన్నల్లో..

వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు ఎలాంటి పర్యవేక్షణ, నిఘా లేకపోవడంతో నగరంలో మందుల మాఫియా చాపకింద నీరులా విస్తరించింది. ఈ మాఫియా చేస్తున్న చేష్టలకు అసలు మందుల అమ్మకాలు తగ్గిపోయిన దాఖలాలు కూడా మిగతా 6లో..

27న ముస్లింలకు ఇఫ్తార్ విందు

- విజయవాడలోని ఏ కన్వెన్షన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

8లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 06-23 (మంగళవారం సాయంత్రం)
సహర్ : 04-49 (బుధవారం ఉదయం)

అయ్యో పాపం

- భర్తతో గొడవపడి నాలుగేళ్ల చిన్నారితో ఓ తల్లి ఆత్మహత్యాయత్నం
- పాప మృతి.. క్షేమంగా బయటపడిన తల్లి



నాలుగేళ్ల శ్రావణి (ఫైల్)

వత్సవాయి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : భార్యాభర్తల మధ్య గొడవ ఓ పసిప్రాణాన్ని చిదిమేసింది. భర్తతో గొడవపడిన భార్య తన నాలుగేళ్ల చిన్నారితో బావిలో దూకగా, చిన్నారి మృతిచెందగా, తల్లి ప్రాణాలతో బయటపడింది. వివరాల్లోకి వెళితే.. వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామానికి చెందిన కొత్తపల్లి లక్ష్మీనారాయణకు నందిగామ మండలం ముప్పాళ్ల గ్రామానికి చెందిన లక్ష్మీతో పదేళ్ల కిందట వివాహమైంది. వీరికి నాలుగేళ్ల పాప ఉంది. లక్ష్మీనారాయణ పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి గ్రామంలో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. స్వగ్రామం కన్నెవీడులో ఉన్న తన తల్లిదండ్రులను చూసేందుకు భార్య, కూతురుతో కలిసి శనివారం వచ్చాడు. భార్యాభర్తల మధ్య స్వల్ప విషయంపై ఆదివారం రాత్రి వివాదం చోటుచేసుకుంది. మనస్తాపానికి గురైన లక్ష్మీ పాపతో కలిసి ఊరి బయట ఉన్న బావిలో దూకేసింది. కొందరు యువకులు వారిని రక్షించే ప్రయత్నం చేశారు. అప్పటికే చిన్నారి మృతిచెందగా, లక్ష్మీ ప్రాణాలతో బయటపడింది.

కొండపల్లి బుజ్జి అరెస్టుకు రంగంసిద్ధం?

నిషేధిత మందుల విక్రయాల్లో కీలక పాత్రధారి



- కరోనా సమయంలో మందుల అక్రమ వ్యాపారం
- తాజాగా అవనిగడ్డలో నిషేధిత మందుల కేసులోనూ హస్తం
- మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌కు ముఖ్య అనుచరుడు
- కేసు నుంచి తప్పించుకునే యత్నాలు

6లో

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి' సేవలు భేష్

» విజయవాడ నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు

విజయవాడ యూనిట్ లక్కీడ్రాలో విజేతల ఎంపిక

గుణదల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో మారుతున్న రాజకీయ, సాంస్కృతిక పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న 'ఆంధ్రజ్యోతి' యాజమాన్యం పాఠకులకు మరింత చేరువయ్యేలా చేస్తున్న సేవలు అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. 'ఆంధ్రజ్యోతి' 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పాఠకులకు లక్కీడ్రా కార్యక్రమం విజయవాడ యూనిట్ ఆఫీసులో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజశేఖరబాబు హాజరయ్యారు. లక్కీడ్రాలో పెనమలూరు మండలం గోసాల గ్రామానికి చెందిన పోలవరపు రామ కోటేశ్వరమ్మ ప్రథమ బహుమతిని గెలుచుకుంది. రెండవ బహుమతి విజేత గుడివాడకు చెందిన జంధ్యవరపు కృష్ణమూర్తి, మూడో బహుమతి విజేతగా విజయవాడ సీతారామపురానికి చెందిన వీవీ చంద్రశేఖర్ ఎంపికయ్యారు. విజేతలకు నేరుగా పోలీస్ కమిషనర్ ఫోన్‌చేసి వారికి అభినందనలు తెలియజేశారు. ప్రతిఏటా వార్షికోత్సవాన్ని నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా బహుమతులు అందజేయడం గర్వించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో 'ఆంధ్రజ్యోతి' ఏపీ సెంట్రల్ డెస్క్ ఇన్‌చార్జి సురేష్, బ్రాంచి మేనేజర్ వేమూరి మురళీకృష్ణ, సర్క్యులేషన్ ఏజీఎం వాసు, యాడ్స్ మేనేజర్ తోటకూర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి బహుమతి విజేత
పోలవరపు రామ కోటేశ్వరమ్మ
గోసాల, పెనమలూరు మండలం
రెండో బహుమతి
జంధ్యవరపు కృష్ణమూర్తి
గుడివాడటౌన్, కృష్ణాజిల్లా
మూడో బహుమతి
వీవీ చంద్రశేఖర్
సీతారాంపురం, విజయవాడ



లక్కీ డ్రా కూపన్లు కలుపుతున్న సీపీ రాజశేఖరబాబు, తదితరులు

కన్సోలేషన్ బహుమతులు

1. ఫువ్వాడ వెంకట సుబ్రహ్మణ్య సత్యనారాయణ	కూచిపూడి, మొవ్వ మండలం
2. మండవల్లి వనజ	పరాసపేట, మచిలీపట్నం
3. మండపాక సుబ్బారావు	పామర్రు, పామర్రు మండలం
4. ఘంటా గణేష్‌బాబు	ప్రసాదంపాడు, విజయవాడ రూరల్
5. ఉప్పలపు సాయి శరత్	విద్యాధరపురం, విజయవాడ
6. కె.కమల కుమారి	సత్యనారాయణపురం, విజయవాడ
7. అబ్దుల్ ఆరిఫ్ ఉన్నీసా	అజిత్ సింగ్‌నగర్, విజయవాడ
8. కేశిరెడ్డి కృష్ణారావు	సుందరయ్యనగర్, తాడేపల్లి
9. సుంకేత మల్లారెడ్డి	భవానీపురం, విజయవాడ
10. చిరుమామిళ్ల అనూరాధ	నందిగామ మండలం
11. కె.వెంకట నాగేశ్వరరావు	గంపలగూడెం మండలం
12. చిన్ని మస్తాన్ శివశ్రీనివాసరావు	కబేళా, విజయవాడ
13. గురిజాల మౌనిక	కూరపరాజుపర్వ, రెడ్డిగూడెం
14. వసంత మురళి	నందిగామ మండలం
15. మామిళ్లపల్లి సాంబమూర్తి	పెనమలూరు
16. కొంపెల్ల చిన సత్యన్నారాయణ	పాయకాపురం, విజయవాడ
17. ఎ.వాణిశ్రీ	రామచంద్రానగర్, విజయవాడ
18. కోడూరి రత్న కార్తాయని	కేదారేశ్వరపేట, విజయవాడ
19. కుడితపూడి రాజ్యలక్ష్మి	పెనమలూరు మండలం
20. చాగంటి దేవికారాణి	పోలవరం, చాట్రాయి మండలం
21. అడిసిమిల్లి విజయ	ఎన్టీఆర్ కాలనీ, విజయవాడ
22. పబ్బతి వెంకట సుబ్బారావు	గన్నవరం
23. మద్దినేని సుబ్బారావు	తులసీనగర్, పెనమలూరు మండలం
24. జాజుల నారాయణరావు	జగ్గయ్యపేట
25. వేములపల్లి అన్నపూర్ణ	విజయవాడ
26. కొల్లి నాగేశ్వరరావు	గూడవల్లి, విజయవాడ రూరల్
27. వేదర్ల శివరామ కృష్ణ	మొగల్రాజపురం, విజయవాడ
28. ఎల్ రాఘవకృష్ణారావు	కైకలూరు మండలం
29. వలసపల్లి సతీష్‌రామ్	గుళ్లపూడి, ముసునూరు మండలం
30. కంభం కోటేశ్వరరావు	పెనుగంచిప్రోలు
31. సిరిపురపు రమేష్‌బాబు	యలమర్రు, పెదపారుపూడి మండలం
32. సుంకర రవికుమార్	నున్న, గన్నవరం మండలం
33. రేపల్లె వెంకటేశ్వరరావు	ఇంగ్లీష్‌పాలెం, మచిలీపట్నం
34. గుండు సాయిప్రసాద్	ఈడేపల్లి, మచిలీపట్నం
35. గవిర్నేని కాశీ విశ్వేశ్వరరావు	చోడవరం, పెనమలూరు
36. బొమ్మిడి బసవయ్య	నూజివీడు
37. సయ్యద్ అఫ్సర్‌నసీర్ జెహర బేగం	గుణదల, విజయవాడ
38. పాశం జోహ వల్లూరుపాలెం	తోట్లవల్లూరుపాలెం
39. మద్దంశెట్టి గ్రీష్మసాయి	ప్రకాష్ నగర్, విజయవాడ
40. సీహెచ్ సత్యనారాయణ ప్రసాద్	ఫలీం కాలనీ, విజయవాడ
41. అంబటి వెంకటేశ్వరరావు	చల్లపల్లి మండలం
42. ఊటుకూరి అశోక్ కుమార్	తిరువూరు మండలం
43. పులి హర్షిత	రైతుపేటడౌన్, నందిగామ
44. కె.ప్రణవ్‌రామ్	విజయవాడ
45. అల్లూరి సీతారామయ్య	కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం
46. జె.ఇందు	ప్రసాదంపాడు, విజయవాడ
47. ఎ.జ్యోతి	మచిలీపట్నం
48. పిఎస్.బద్రీనారాయణ	రామకృష్ణాపురం, విజయవాడ
49. ఎం.జయేంద్రమాధవ్	నిడమానూరు, విజయవాడరూరల్
50. బి.ప్రసాదరావు	గన్నవరం మండలం
51. కెబీజి తిలక్	గన్నవరం మండలం
52. పసుమర్తి పవన్ కుమార్	జగ్గయ్యపేట
53. ఎస్.సత్యవతి	విస్సన్నపేట
54. డి.కమలాదేవి	పటమటలంక, విజయవాడ
55. తూమాటి యోగానందచార్యులు	పెనుగొలను, గంపలగూడెం మండలం
56. కర్రి సోమేశ్వరరావు	నూజివీడు
57. కొల్లి వెంకటేశ్వరరావు	సీతన్నపల్లి, కైకలూరు
58. చింతలపూడి పల్లవి	కంచికచర్ల
59. తోటపల్లి సురేష్ కుమార్	శనగపాడు, పెనుగంచిప్రోలు
60. గొర్రెపాటి సత్య వర్ధనరావు	ఘంటసాల మండలం
61. పాలడుగు రామకృష్ణ	ఉయ్యూరు
62. గుడ విజయలక్ష్మి,	సింగ్‌నగర్, విజయవాడ
63. అంగటి తిరుమలేశ్వరి,	ముస్తాబాద, గన్నవరం
64. కోలా జశ్విక, కోటిపల్లి,	విస్సన్నపేట
65. నీలపాల నాగరాజు	గోపవరం, ముసునూరు
66. వి.దుర్గామల్లేశ్వరరావు	చిట్టిపాలెం, మచిలీపట్నం
67. దిరిశాల నాగేశ్వరరావు	పెదకొమిర, గంపలగూడెం
68. మేడా చంద్రశేఖర్ ప్రసాద్	కొణతమాత్మకూరు, నందిగామ
69. కొమ్మారెడ్డి అరుణ్‌రెడ్డి	గణపవరం, మైలవరం
70. గరికపాటి కోటేశ్వరరావు	చిన ఓగిరాల, ఉయ్యూరు
71. సయ్యద్ రజాక్ అలీ	ఓల్డ్ ఆర్‌ఆర్‌పేట, విజయవాడ
72. వి.రవీంద్ర, ఈడుపుగల్లు	పెనమలూరు
73. ఎ.కోటేశ్వరరావు	మధురానగర్, విజయవాడ
74. కె.శేఖర్‌బాబు	ప్రసాదంపాడు, విజయవాడ రూరల్
75. ఆకుల సత్యప్రసాద్	భవానీపురం, విజయవాడ
76. పిచ్చుకల భాస్కరరావు	గొల్లపూడి, విజయవాడ రూరల్
77. రావుల మధుసారిక	రుద్రవరం, రెడ్డిగూడెం
78. ఎం.రాఘవయ్య	కవులూరు, జి.కొండూరు
79. సూరపనేని పూర్ణమోహనరావు	సీతాపురంకాలనీ, పెనమలూరు
80. కొండపల్లి లోకేశ్వరరావు	సోమవరం, చాట్రాయి
81. జాజుల నాగేశ్వరరావు	వెంట్రప్రగడ, పెదపారుపూడి
82. ముక్కు ఉమా ప్రవీణ్	పెడన
83. పాతూరి సీతారామస్వామి	చలసాని నగర్, పెనమలూరు
84. ఆళ్ల నాగేశ్వరరావు	ప్రసాదంపాడు, విజయవాడ రూరల్
85. కుర్రా నాగార్జున	నందమూరినగర్, విజయవాడ
86. ఆర్‌జీకేవీ ప్రసాద్	ఆర్టీసీ కాలనీ, విజయవాడ
87. షేక్ హుస్సేన్	అంబాపురం, గన్నవరం
88. గ్రంధి సుబ్రహ్మణ్యేశ్వరరావు	కంకిపాడు
89. గార్లపాటి శ్రీను	నర్సాపురం, విస్సన్నపేట
90. మహ్మద్ అబ్దుల్లా	చీమలపాడు, ఎ కొండూరు
91. జవ్వాజి రమేశ్‌బాబు	పోలవరం, గూడూరు
92. కోడే సాంబశివరావు	అయ్యప్పనగర్, విజయవాడ
93. జి.శైలజ	నెహ్రూ స్ట్రీట్, విజయవాడ
94. వి.శివరామకృష్ణ	పాగోలు, చల్లపల్లి
95. బాలిబోయిన పావని	శాంతినగర్, విజయవాడ
96. గన్నెల భాగ్యలక్ష్మి	పెనమకూరు, తోట్లవల్లూరు
97. చొక్కా బుచ్చిబాబు	బోడపాడు, విజయవాడ రూరల్
98. చిట్టి రోజాపుష్ప	బోడపాడు, విజయవాడ రూరల్
99. పి.నాగేశ్వరరావు	దేవినగర్, విజయవాడ
100. టీవీ శివన్నారాయణ	ఉయ్యూరు, ఉయ్యూరు
101. మాదంశెట్టి సైదులు	ప్రకాశ్‌నగర్, విజయవాడ
102. సూరపనేని రత్నమాణిక్యం	పసుమర్రు, పామర్రు
103. మాదంశెట్టి శ్యామల	ప్రశాంతినగర్, విజయవాడ
104. శీలంనేని సదాశివరావు	ఐతవరం, నందిగామ
105. దద్దనాల సాంబశివరావు	మైలవరం, మైలవరం
106. రావి రమేశ్‌బాబు	వెంకటాపురం, మోపిదేవి
107. జె.శ్రీభావన	జగ్గయ్యపేట, జగ్గయ్యపేట
108. కాకొల్లు రాజేశ్	మండవల్లి
109. తోట పుల్లయ్య	సీతారామపురం, జగ్గయ్యపేట
110. కూనిశెట్టి లక్ష్మీపద్మ	మొగల్రాజపురం, విజయవాడ
111. చిన్నోజు లక్ష్మణాచారి	అశోక్‌నగర్, తిరువూరు
112. కోడూరు కోటేశ్వరమ్మ	యనమలకుదురు, పెనమలూరు
113. దారం బసవయ్య	గుడివాడ
114. యలమంచిలి ఝాన్సీరాణి	వెంకటేశ్వరనగర్, విజయవాడ
115. కోవెలమూడి వెంకట సుబ్బారావు	కామయ్యతోపు, విజయవాడ
116. టి.నిష్మ	కళానగర్, విజయవాడ
117. వీరపనేని మణికుమారి	మాచవరం, విజయవాడ
118. పెసర్లంక ప్రసాదరావు	ప్రసాదంపాడు, విజయవాడ రూరల్
119. ఎస్కే హిమావలి	శోభనాపురం, ఆగిరిపల్లి
120. డి.జయంతి	నూజివీడు
121. ఐ.మల్లేశ్వరారావు	విద్యాధరపురం, విజయవాడ
122. తాడపనేని జనార్ధనరావు	కానూరు, పెనమలూరు
123. ఎస్.హిమబిందు	చింతలపాడు, చందర్లపాడు
124. పోకా పద్మావతి	నున్న, విజయవాడ రూరల్
125. బెజవాడ ఉమా సుజాత	జయంతి, వీరులపాడు



స్వచ్ఛ చల్లపల్లిలో సుందర దృశ్యాలు

» సంతబజారు, బందరు రోడ్డులో ప్రత్యేకాకర్షణ

చల్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ చల్లపల్లి.. సుందరంగా చల్లపల్లిగా రూపుదిద్దుకుంటోంది. స్వచ్ఛసారథులు, వైద్యులు డీఆర్కే ప్రసాద్ దంపతుల మదిలో మెదిలిన ఆలోచనతో చల్లపల్లి గ్రామం సుందర రూపును సంతరించుకుంటోంది. ఈ క్రమంలో ఎన్నో ప్రదేశాలను వారు సుందరీకరించారు. మినీగార్డెన్‌లు, ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దారు. అమరావతి రాజా వారి ప్రహరీపై రంగులతో ప్రత్యేక ఆకర్షణగా పూల ఆకృతులు, నెమళ్ల చిత్రాలను వేశారు. స్వచ్ఛ కార్యకర్తలు వేసిన చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శస్త్రచికిత్సల్లో పేరుగాంచిన సీనియర్ వైద్యురాలు పద్మావతితోపాటు స్వచ్ఛకార్యకర్తలు దేసు మాధురి, భోగాది వాసుదేవరావు, ఆకుల దుర్గాప్రసాద్‌ల బృందం ఈ సుందర చిత్రాలను వేశారు. ప్రతి రోజూ తెల్లవారుజామున కార్యకర్తలు స్వచ్ఛ సేవలు చేస్తుంటే వీరు, తలకు లైటు అమర్చుకుని రంగులద్దేవారు. అందాల హరివిల్లు మన చల్లపల్లి, స్వచ్ఛ సుందర పల్లె మన చల్లపల్లి, స్వచ్ఛ సుందర చల్లపల్లి గ్రామసేవలో 10 సంవత్సరాల నిర్విరామకృషి అంటూ నినాదాలు రాశారు. రానున్న రోజుల్లో చల్లపల్లి చూడచక్కని చిత్రాలతో దర్శనమివ్వనుంది.


కుంచె చేతబట్టి రంగులద్దిన డాక్టర్ పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు


బడ్జెట్ ప్రతులను ఎమ్మెల్యే తాతయ్య, చైర్మన్ రాఘవేంద్రకు అందజేస్తున్న కమిషనర్ రామ్మోహన్

దస్త్రాలపై సంతకాలకు కమీషన్లా..!

» అధికారుల తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం
» వాడి వేడిగా జగ్గయ్యపేట కౌన్సిల్ సమావేశం

జగ్గయ్యపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : అధికారుల తీరుపై కౌన్సిల్ సమావేశంలో పాలక, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జగ్గయ్యపేట కౌన్సిల్ సాధారణ సమావేశం మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ, 2022 నుంచి పురపాలకసంఘంలో చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు ప్రదక్షిణలు చేస్తున్నారని, గత ఇంజనీరింగ్ విభాగం డీఈ, ఏఈల వైఖరి వల్ల పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు భయపడిపోతున్నారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ, గతంలో పనిచేసి రిటైరైన తాజా మాజీ కమిషనర్ దస్త్రాలపై సంతకాలు చేయాలంటే 5శాతం కమీషన్ చెల్లించాల్సిందేనని బెదిరిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. గత ఏఈ, డీఈలకు ఆఖరి పేస్లిప్ ఇవ్వకుండా ఆపేశామని, ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లినా వారికి జీతాలు రావని చెప్పారు. తాజా మాజీ కమిషనర్‌కు పదవీ విరమణ సదుపాయాలకు క్లియరెన్స్ ఇవ్వలేదని చైర్మన్ చెప్పారు. అనంతరం 2024-2025 సంవత్సరం రూ.2,59,94,249 లోటుతో సవరించిన బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

నేడు బెజవాడ కౌన్సిల్ సమావేశం

కార్పొరేషన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి) : విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం జరగనుంది. సమావేశంలో ఎజెండాలో పొందుపరచిన 225 అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణ బాధ్యతలు శాప్‌కు అప్పగించాలని, సెంట్రల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు, ఇటీవల తీసుకున్న సుమారు 55 మంది కార్మికుల జీతాలు, 11 ప్రత్యేక కమిటీలు తదితర అంశాలపై వాడివేడిగా సమావేశం జరగనుంది.

గురుకుల ప్రవేశ పరీక్ష వాయిదా

జి.కొండూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 5, ఫస్ట్ ఇంటర్‌లో ప్రవేశానికి పరీక్ష ఏప్రిల్ 6న నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల తేదీని ఏప్రిల్ 13కు మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ కనపర్తి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ మార్పును గమనించాలని ఆమె కోరారు. ఏప్రిల్ 13న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐదో తరగతి, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ వారికి ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

కేజీబీవీ పాఠశాలలో..

రెడ్డిగూడెం : కేజీబీవి రంగాపురం బాలికా విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్ ప్రథమ ఏడాది ప్రవేశాలకు, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ఎం.శ్యామల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 11లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. వివరాలకు 7416676311, 9701028748 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

కొండపల్లి బుజ్జి అరెస్టుకు రంగం సిద్ధం?

» నిషేధిత మందుల విక్రయాల్లో కీలక పాత్రధారి
» కరోనా సమయంలో మందుల అక్రమ వ్యాపారం
» తాజాగా అవనిగడ్డలో నిషేధిత మందుల కేసులోనూ హస్తం
» మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌కు ముఖ్య అనుచరుడు
» కేసు నుంచి తప్పించుకునేందుకు విఫల యత్నాలు

వన్‌టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కరోనా సమయంలో బాధితులకు అడ్డగోలుగా నిషేధిత మందులు విక్రయించిన దేవదాయ శాఖ మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అనుచరుడు పల్లపోతు మురళీకృష్ణ అలియాస్ కొండపల్లి బుజ్జి అరెస్టుకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. అయితే, అరెస్టు కాకుండా ఉండేందుకు, తనకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ సెక్రటరీ కరుణ్ కుమార్ గుప్తా వద్ద నుంచి లేఖ తీసుకురావడానికి బుజ్జి ప్రయత్నించగా, ఆయన లేఖ ఇవ్వడానికి నిరాకరించినట్టు సమాచారం.

కరోనా సమయంలో అక్రమ వ్యాపారం

కరోనా సమయంలో నాటి మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అండతో ఆయన అనుచరుడు, కృష్ణాజిల్లా హోల్‌సేల్ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండపల్లి బుజ్జి ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు పలు జిల్లాల్లో అడ్డగోలుగా కొందరు హోల్‌సేల్, రిటైల్ మెడికల్ వ్యాపారుల ద్వారా నిషేధిత ట్రెమడాల్, ఇంకా పలు కంపెనీల మందులు, ఇంజక్షన్లు విక్రయించాడు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు పలు మెడికల్ వ్యాపారులు ఫిర్యాదులు చేశారు. అయితే, ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వెలంపల్లి అడ్డుకున్నారు. ఈ అడ్డగోలు వ్యాపారం ద్వారా రూ.కోట్లు సంపాదించినట్టు అప్పట్లో విమర్శలు వచ్చాయి.


పల్లపోతు మురళీకృష్ణ అలియాస్ కొండపల్లి బుజ్జి

అవనిగడ్డ ఘటనతో వెలుగులోకి..

కొండపల్లి బుజ్జి సహకారంతో వెలంపల్లి మరో ముఖ్య అనుచరుడు కొనకళ్ల విద్యాధరరావు సోదరుడు రామ్మోహన్‌రావు అవనిగడ్డలో నిషేధిత మందులు పెద్ద ఎత్తున విక్రయించాడు. గతంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిషేధిత వైద్యులు, అధికారుల అనుమతి లేకుండా పెద్ద ఎత్తున మందులు, ఇంజక్షన్లు విక్రయించినట్లు గుర్తించారు. ఈ వ్యవహారానికి కొండపల్లి బుజ్జి సూత్రధారుడని అధికారులకు సమాచారం తెలిసింది. అయితే, ఈ విషయం తెలుసుకున్నప్పటి నుంచి కొండపల్లి బుజ్జి ఈ కేసు నుంచి బయటపడటానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం శ్రీకాకుళంలో నివాసం ఉంటున్న ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ సెక్రటరీ కరుణ్‌కుమార్ గుప్తా వద్దకు వెళ్లి తనకు అనుకూలంగా లెటర్ ఇవ్వమని ఒత్తిడి చేశాడు. అందుకు పెద్ద ఎత్తున డబ్బు ఇస్తానని చెప్పటంతో అందుకు ఆయన నిరాకరించారని తెలిసింది. దీంతో పోలీసులు తనను అరెస్టు చేయటం ఖాయమని తెలుసుకున్న ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్టు సమాచారం.

గుంటూరులో పామర్రు మహిళ దారుణ హత్య!

పామర్రు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : గుంటూరుజిల్లా తాడేపల్లి సమీపంలోని కొలనుకొండ వద్ద 23 రాత్రి పామర్రుకు చెందిన వివాహిత దారుణ హత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పాత పోలీస్‌స్టేషన్ వెనుక కొబ్బరితోటకు చెందిన సజ్జా లక్ష్మీతిరుపతమ్మ(32) భర్త పదేళ్ల క్రితం మృతిచెందడంతో తన ఇద్దరు పిల్లలు 14 ఏళ్లబాలుడు, 12 ఏళ్ల బాలికను చూసుకుంటూ చిన్న హోటళ్లలో క్యాటరింగ్ పనులు చేసుకుంటూ తల్లిదండ్రులతో కలిసి జీవనం సాగిస్తున్నది. ఇటీవల తల్లిదండ్రులతో గొడవపడి ఇంట్లోనుంచి వెళ్లిపోయింది. అలా వెళ్లిపోయిన లక్ష్మీతిరుపతమ్మ ఆదివారం రాత్రి గుంటూరు జిల్లా తాడేపల్లి సమీపంలో కొలనుకొండ వద్ద నిర్మానుష్య ప్రాంతంలో హత్యకు గురైంది. మంగళగిరి పోలీసుల సమాచారంతో మృతురాలి తండ్రి గోపాలం, సోదరుడు నాగరాజు సంఘటనా స్థలానికి సోమవారం చేరుకున్నారు. లక్ష్మీతిరుపతమ్మతో సన్నిహితంగా ఉండే బీహార్‌కు చెందిన కార్మికులు హత్య చేసినట్టు ఆమె సోదరుడు నాగరాజు ఆరోపించాడు. లక్ష్మీతిరుపతమ్మ స్నేహితురాలిని మంగళగిరి పోలీసులు అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం పోలీసులు మంగళగిరి ప్రభుత్వాసుపత్రి నుంచి సోమవారం సాయంత్రం కుటుంబసభ్యులకు అప్పగించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


హత్యకు గురైన తిరుపతమ్మ

చైర్‌పర్సన్ ఎన్నిక గందరగోళం!

తిరువూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : తిరువూరు మున్సిపాలిటీలో అవిశ్వాసం అంశాన్ని వైసీపీ పెద్దలు ఒక కొలిక్కి తీసుకువచ్చినా.. చైర్‌పర్సన్ ఎన్నికలో సాంకేతికపరమైన అంశాలు, సభ్యుల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. సోమవారం పార్టీ పెద్దల సూచనతో ప్రస్తుత చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి తన రాజీనామా పత్రాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసుకు సభ్యుల ద్వారా పంపించారు. ముందుగా పార్టీకి తెలియజేసేందుకే రాజీనామా పత్రాన్ని ఇన్‌చార్జికి అందజేసినట్టు కౌన్సిలర్లు తెలిపారు. చైర్‌పర్సన్ ఎన్నిక నిబంధనలు కొందరు కౌన్సిలర్లను గందరగోళానికి గురిచేస్తున్నాయి. నిబంధనల ప్రకారం చైర్‌పర్సన్ రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు స్వయంగా అందజేయాలి. దానిని ఎన్నికల కమిషన్‌కు పంపిస్తారు. తదుపరి అధికారులు విచారణ చేసి నోటిఫికేషన్ జారీచేస్తారు, అప్పటి వరకు వైస్‌చైర్‌పర్సన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారు.

మెరక పేరిట మేసేస్తున్నారు

(5వ పేజీ తరువాయి)

దాడులు నిర్వహించారు. అయితే అక్రమార్కులు తమకు మంత్రులు, ఎమ్మెల్యేల మద్దతు ఉందని బెదిరింపులకు దిగారు. వారితోనే తమకు చెప్పించాలని మైనింగ్ అధికారులు పట్టుబట్టడంతో ఇసుక రవాణా చేసే వారు మిన్నకుండిపోయారు. రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో చినకరగ్రహారంలో ఇసుక తవ్వకాలను అడ్డుకునేందుకు ఒక రెవెన్యూ డివిజన్ అధికారి వస్తున్నారనే సమాచారంతో అక్రమార్కులు వాహనాలను దాచేసి మిన్నకుండిపోయారు. రెండు రోజుల తరువాత మళ్లీ టిప్పర్లను పక్కనపెట్టి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలించే పనులు ప్రారంభించారు. ఆదివారం తెల్లవారుజాము వరకు కరగ్రహారం నుంచి ఇసుక రవాణా చేశారని గ్రామస్తులు చెబుతున్నారు.

నార్త్ మండలంలో..

మచిలీపట్నం నార్త్ మండల పరిధిలోని ముడా, ప్రభుత్వ భూముల్లోని ఇసుకను రాత్రి 10 గంటల నుంచి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. మంగినపూడి బీచ్ రహదారి వెంబడి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని 13 ఎకరాల భూములను ఇటీవల కొందరు కొని రియల్ ఎస్టేట్ వెంచర్ వేశారు. ఈ భూములను మెరక చేసేందుకు ప్రభుత్వ, ముడా భూముల నుంచి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా కొన్నిరోజులుగా రాత్రి సమయంలో తరలిస్తున్నారు. ఈ అంశంపై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

వివాదాస్పద భూమిలో మెరక పనులు

30వ డివిజన్ పరిధిలో శివగంగ గుడి వెనుక ఉన్న పది ఎకరాలకు పైగా ప్రభుత్వ భూముల్లో గతంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేశారు. ఈ వెంచర్‌లో ఎలాంటి విక్రయాలు, మెరక పనులు చేయకూడదని 2019కు ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ బోర్డును తొలగించారు. ప్రస్తుతం ఈ భూములను మెరక చేసే పనులు కొద్దిరోజులుగా చేస్తున్నారు. మచిలీపట్నం నగరంలో జిల్లా పరిషత్ సెంటరు నుంచి శారదానగర్ వరకు రహదారుల వెంబడి, డ్రెయిన్లపై ఉన్న ఆక్రమణలు తొలగించే పనిలో సఫలీకృతులైన అధికారులు, మండలంలో డ్రెయినేజీ భూములను ఆక్రమిస్తున్న, ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న వారిపై ఏ కారణంతో కళ్లెం వేయలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మందుల మాయ

(5వ పేజీ తరువాయి)

ఉన్నాయి. ఓ మాజీమంత్రి అనుచరుడి కనుసన్నల్లో ఈ మాఫియా నడుస్తోంది. ముఖ్యంగా నార్కోటిక్ సైకోట్రోఫిక్ (ఎన్‌ఆర్‌ఎక్స్) మందులు పక్కదారి పడుతున్నట్టు తనిఖీల్లో వెల్లడైంది.

హద్దులు దాటుతున్న హ్యాబిట్యువల్

రోగాలు ఎన్ని ఉన్నాయో అదే స్థాయిలో మందులు కూడా ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా డొమాస్టిక్, హ్యాబిట్యువల్ డ్రగ్స్ ఉంటాయి. జ్వరం, తలనొప్పి, ఒంటినొప్పులకు ఉపయోగించే మందులు డొమాస్టిక్ కేటగిరీలో ఉంటాయి. మానసిక రుగ్మతలు ఉన్న రోగులకు వైద్యులు రాసే మందులను హ్యాబిట్యువల్ కేటగిరీగా పరిగణిస్తారు. ట్రమడాల్, ఆల్‌ప్రాజోలం, నైట్రోజిఫాం, ఆల్ట్రాసెట్ వంటి మందులు.. నొప్పులు, మానసిక ప్రశాంతత కోసం వైద్యులు రాస్తుంటారు. ఈ మందులను వైద్యుల చీటీలతో సంబంధం లేకుండా విక్రయించేస్తున్నారని అధికారులు గుర్తించారు. ఈ బ్రాండ్లతో నకిలీ మందులు చెలామణీ జరుగుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. గొల్లపూడి కూడలిలో ఉన్న గోపీకృష్ణ మెడికల్స్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్‌లో 2.03 కిలోల ఎన్‌ఆర్‌ఎక్స్ మందుల దుర్వినియోగం జరిగినట్టు అధికారులు నిర్ధారించారు. దీనిపై షాపు యజమానికి ఔషధ నియంత్రణ మండలి అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. యజమాని ఇంట్లోనూ సోదాలు చేశారు. ఈ మందులను వైద్యుల చీటీ లేకుండా విక్రయించినట్టు తేలింది. మందుల షాపుల యజమానులు సాధారణ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని సమాచారం. జ్వరం, తలనొప్పి, జలుబు, ఒంటినొప్పులకు బాధితులు చీటీ లేకుండా షాపులకు వెళ్లి అడిగితే మందులు ఇస్తారు. దాని ముసుగులోనే ఎన్‌ఆర్‌ఎక్స్ మందులను యువతకు విక్రయిస్తున్నారని అధికారులు నివేదిక రూపొందించారు. ఈ ఎన్‌ఆర్‌ఎక్స్ మందులు వేసుకోగానే నిషా ఎక్కిన అనుభూతి కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. అందుకోసమే యువత ఈ మందులను రహస్యంగా కొనుగోలు చేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	105, 114, 125
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 435	

మహిళాశక్తికి నిదర్శనం హోంమంత్రి అనిత

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయవృత్తి నుంచి రాజకీ యాల్లోకి వచ్చి రాజకీయ ప్రత్యర్థులకు తనదైన శైలిలో దీటుగా సమాధానమిస్తూ హోంమం త్రిగా బాధ్యతలను కర్తవ్యదీక్షతో నిర్వహిస్తున్న వంగలపూడి అనిత మహిళాశక్తికి నిదర్శనమని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి కొనియా డారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలోని హోంమంత్రి స్వగృహంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి చిత్రపటాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగు మహిళలు దివి యుగంధరి, యశస్విని, సుజాత తదితరులు పాల్గొన్నారు.



దంటగుంట్లలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : దంటగుంట్లలో తరచూ విద్యుత్ సమస్య ఏర్పడడంతో సర్పంచ్ యజ్జవరపు వెంకట రంగారావు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి వాట్సప్ మెసేజ్ ద్వారా సోమవారం ఉదయం సమస్య తెలియజేశారు. ముఖ్యంగా టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

టెన్త్ పరీక్షా కేంద్రాల పరిశీలన

ఉంగుటూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం గుడివాడ ఉపవిద్యాశాఖాధికారి (డీవైఈవో) కొండా రవికుమార్ పరిశీలించారు. ఇందుపల్లి, ఉంగుటూరు, తేలప్రోలు, ఆత్కూరు జడ్పీ, జీఎంపీ గరల్స్ హైస్కూళ్లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఆయన పరీక్షలు జరుగుతున్న విద్యార్థుల గదుల్లోకి వెళ్లి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష గదుల బయట విద్యార్థులకు అవసరమైన తాగునీరు, టాయిలెట్ల వంటి సదుపాయాల కల్పనపై ఆరా తీశారు.


విందులో పాల్గొన్న మాజీ ఎంపీపీ దేవినేని రాజా తదితరులు

ఈడుపుగల్లు మసీదులో ఇఫ్తార్ విందు

కంకిపాడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఈడుపుగల్లు మసీదులో సోమవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. మాజీ ఎంపీపీ దేవినేని రాజా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని రాజా మాట్లాడు తూ, రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు మాబు సుబాని, టీడీపీ నాయకులు మాబు సుబాని, షేక్ షకార్, సంగెపు రంగారావు, రయుఫ్, సలీం, పందిపాటి సుధాకర్, గరికిపాటి రవికిషోర్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : ఇఫ్తార్ విందు ఆత్మీయతకు, మతసామరస్యానికి ప్రతీక అని గురువు అబ్దుల్ రెహమాన్ అన్నారు. వీరవల్లిలోని విశ్వభారతి విద్యా సంస్థల ఆవరణలో ఎస్.డి.లాల్, ఫిరోజ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వీరవల్లి చుట్టుప్రక్కల గ్రామాల్లో ఉపవాసదీక్ష ఆచరించిన ముస్లిం లతో కలిసి మతగురువు అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


ఉంగుటూరు సచివాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ఉంగుటూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నేతలు, గ్రామస్థులు వివిధ సచివాలయాల్లో గ్రేడ్-1, గ్రేడ్-5 కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. ఇటీవల ఆ పార్టీ ఆధ్వర్యంలో ఉంగుటూరు, ఎలుకపాడు, ముక్కపాడు, లంకపల్లి, కొయ్యగూరపాడు, తేలప్రోలు తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు తెలియజేసిన సమస్యలను నాయకులు, స్థానికప్రజలతో కలిసి ఆయా గ్రామసచివాలయాల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

28న ప్రత్యేక పూజలు

హనుమాన్‌జంక్షన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాపులపాడు బ్రహ్మసూత్ర మరకత లింగ శివాలయంలో ఈ నెల 28న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. త్రయోదశిని పురస్కరించుకొని స్వామి వారికి, నందీశ్వరుడికి మహాన్యాస పూర్వక అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గూడవల్లి చిన్నా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు అభివృద్ధి పనులపై సమావేశం

హనుమాన్‌జంక్షన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ ప్రణాళికపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు బాపులపాడు ఎంపీడీవో కె.జోగేశ్వరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రణాళికపై ముందుగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

శిథిలావస్థలో వంతెన!

- భారీ ఇసుక టిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలతో కాల్వలోకి విరిగిపడుతున్న రోడ్డు అంచులు
- జారిపోయిన కాల్వ రక్షణగోడలు
- గ్రామంలో రోడ్లు ధ్వంసం
- భయపడుతున్న పెదపులిపాక గ్రామస్థులు
- ప్రమాదం జరగక ముందే నూతన వంతెన నిర్మించాలంటున్న గ్రామస్థులు


పెదపులిపాకలో శిథిలావస్థకు చేరిన కరువు కాల్వపై వంతెన

(పెనమలూరు - ఆంధ్రజ్యోతి)

పెదపులిపాక కరువు కాల్వపై వంతెన శిథిలావస్థకు చేరుతోంది. బలహీన వంతెనపై కృష్ణానది నుంచి 50-70టన్నుల ఇసుక లోడులతో వస్తున్న భారీ టిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలతో వంతెన ఏక్షణమయినా కూలిపోయే ప్రమాదం ఉంది. ఎనిమిది నెలల క్రితం శిథిలావస్థకు చేరిన వంతెన పైకి వెళ్లే రోడ్డు పది అడుగుల మేర కాల్వ లోపలికి విరిగి పడిపోయింది. వంతెన కింది భాగంలో గ్రామం వైపున్న రక్షణగోడ కాల్వలోకి జారిపోయింది. 1998 లో కరువు కాల్వపై వంతెన నిర్మించారు.

వంతెన నిర్మాణంతో హంసలదీవి, అవనిగడ్డ వైపు నుంచి, యనమలకుదురు ప్రాంతం నుంచి బందరు రోడ్డుకు, విమానాశ్రయానికి వెళ్లే వందలాది వాహనాలు తక్కువ సమయంలో గమ్యాన్ని చేరుకొనే అవకాశం ఉన్న అత్యంత ప్రాముఖ్యత ఉన్న వంతెన ప్రమాదంలో చిక్కుకోవడంతో గ్రామస్థులు ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న చోడవరం, కాసర్నేనివారిపాలెం, మద్దూరు, వల్లూరుపాలెం, రొయ్యూరు, వల్లూరు, తోట్లవల్లూరు తదితర గ్రామాలకు పాత వంతెనకు సమాంతరంగా నూతన వంతెనలు ఎప్పుడో నిర్మించారు. కానీ ఒక్క పెదపులిపాక గ్రామా నికి మాత్రమే కొత్తవంతెన భాగ్యం కలగలేదని గ్రామస్థులు వాపోతున్నారు. నిత్యం వేలాది ప్రజలు, వందలాది వాహనాలు ప్రయాణించే ఈ వంతెనపై భారీ వాహనాల రాకపోకలు నియంత్రించడానికి వంతెనపై గడ్డర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దుమ్ము ధూళితో ఇబ్బంది

నిత్యం ఇసుక లోడుతో గ్రామ రోడ్లపై తిరిగే వాహనాలతో రోడ్డు ధ్వంసం అవడం, రోడ్లపై దుమ్ము ధూళి రేగుతుండడంతో గాలి కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు గ్రామ రోడ్ల మీదికి రావాలంటేనే జంకుతున్నారు. గాలి కాలుష్యంతో గ్రామస్థులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో అల్లాడుతున్నారు.గతంలో వంతెనకు సంబంధించిన ఇబ్బందులను కలెక్టర్‌కు నివేదించామని, ఇంతవరకు సమస్యను పరిష్కరించలేదని గ్రామస్థులు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

ప్రొద్దుటూరులో రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్


ప్రొద్దుటూరులో రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, సర్పంచ్ శివనాగలక్ష్మి

కంకిపాడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో రూ. 1. 2 కోట్లతో ఏర్పాటు చేసిన రహదారులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రొద్దుటూరు గ్రామంలో రహదారుల అభివృద్ధి దాదాపుగా పూర్తి అయిందని, మిగిలిన డ్రెయినేజీ అభివృద్ధి పనులును కూడా త్వరిత గతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రజలకు పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవినేని రాజా, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సర్పంచ్ ఈడా శివనాగలక్ష్మి, తహసీల్దార్ భవన్నారాయణ, ఎంపీడీవో అనూష, ఈవో రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పులి కామేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పావనమూర్తి, ఈడా నాగరాజు, ఈడా కోటేశ్వరరావు, సుదిమళ్ల రవీంద్ర, యార్లగడ్డ ఫణి, భీమవరపు ప్రభాకర్ రెడ్డి, తిరువీధుల సతీష్, అబ్రహం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని పరిరక్షించుకోవడం అభినందనీయం

పెనమలూరు : ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు పరిరక్షించాలనుకోవడం, ఆ స్థలంలో లక్షల వ్యయంతో విద్యార్థులకు ఉపయోగపడే ఆటస్థలం, ఆడిటోరియం నిర్మాణం చేయబూనడం అభినందనీయమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెనమలూరు ఉన్నత పాఠశాలకు చెందిన స్థలం నిన్న మొన్నటి వరకు ఆక్రమణదారుల చెరలో ఉండిపోయింది. ఇటీవల ఎమ్మెల్యే చొరవతో స్వాధీనం చేసుకున్న ఆ స్థలంలో షుమారు మూడున్నర ఎకరాలలో ఏర్పాటు చేయదలిచిన ఆటస్థలం, ఆడిటోరియం నిర్మాణానికి అనువుగా ప్రహరీ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ, దశాబ్దాల పాటు ఆక్రమణలో ఉండి విద్యార్థులకు నిరుపయోగంగా మారిన విలువైన భూమిని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కిలారు శివకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, టీడీపీ పెనమలూరు మండలాధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్ విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనుకోవడం గొప్ప విషయమన్నారు. సిద్ధార్థ కళాశాల కమిటీ చైర్మన్ పాలడుగు లక్ష్మణరావు రూ. 5 లక్షలు, కిలారు బసవపున్నయ్య రూ.50 వేలు అందించి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు, గ్రామ టీడీపీ అధ్యక్షురాలు బొమ్మిడి అన్నపూర్ణ, సత్యనారాయణ, కిలారు వెంకటసుబ్బారావు, అరవపల్లి శివప్రసాద్, షేక్ సైదులు, చిగురుపాటి శ్రీనివాస్, మటపర్తి రామకృష్ణ, కిలారు వీర బ్రహ్మాజీ, ఎంపీడీవో బండి ప్రణవి, తహసీల్దార్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలి

ఉయ్యూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని సీపీఎం నాయకుడు బి. రాజేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో భాగా పట్టణంలో సోమవారం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నగరపంచాయతీ కమిషనర్‌ను కలిసి మెమోరాండం అందచేశారు.

● మహిళా సాధికారిత కోసం బీసీ, ఈబీసీ వర్గాల మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్ల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 18నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు కలిగిన మహిళలు ఈ ఉచిత కుట్టు శిక్షణకు మగళవారంలోగా సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.


చలివేంద్రం ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

వెలగపూడి సేవలు యువతకు స్ఫూర్తి

టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు

పెనమలూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు పేర్కొన్నారు. సోమవారం కానూరు అశోక్‌నగర్‌లోని శంకరబాబు కార్యాలయం వద్ద ఆయన తల్లిదండ్రులు వెలగపూడి వెంకటేశ్వరరావు, త్రిపురాంబల జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనుమోలు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా శంకరబాబు సమాజానికి చేస్తున్న సేవల వల్ల టీడీపీలో తగిన గుర్తింపు లభించిందన్నారు. శంకరబాబు మాట్లాడుతూ, సమాజానికి, టీడీపీకి మరిన్ని సేవలు చేసేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కృష్ణాజిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, అంగిరేకుల మురళి, దోనేపూడి రవికిరణ్, కొమ్మినేని శ్రీనివాస్, రియాజ్, ఇమాం, మల్లంపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


గన్నవరంలో క్షయ వ్యాధి నివారణ ర్యాలీలో వైద్యులు, సిబ్బంది

క్షయ వ్యాధిపై అవగాహన

గన్నవరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదకరమైన క్షయ వ్యాధిని నిర్మూలిద్దామని ఇన్‌చార్జి సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ, క్షయవ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రతి మూడు నిమిషాలకు ఇద్దరు చొప్పున మరణిస్తున్నారని ప్రపంచంలో మన దేశం ఐదవ స్థానంలో ఉందన్నారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుంటే ఈ వ్యాధి దరి చేరదని తెలిపారు. ధూమపానం, మద్యపానం, డయాబెటిక్స్, హెచ్ఐవీ సోకిన వారికి వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉండటం వల్ల కూడా క్షయవ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యాధిగ్రస్తులకు 6 నెలలు చికిత్సతో పాటు నెలకు రూ.వెయ్యి చొప్పున ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. డాక్టర్ రేచల్, శాస్త్రి, టీబి యూనిట్ ఇన్‌చార్జి ఇ.సాంబశివరావు, సూపర్‌వైజర్ రఘు, రాధాకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ కృపాసాగర్

ఉయ్యూరు : ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించి పలువురికి వైద్యపరీక్షలు చేశారు. ప్రజ్ఞ హాస్పిటల్ ఆవరణలో క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ ఇస్మాయిల్ పర్యవేక్షణలో డాక్టర్ కృపాసాగర్ పలువురికి ఉచితంగా ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి అవసరమై వారికి మందులు అందజేశారు. క్షయవ్యాధి లక్షణాలు, నివారణ, మందులు వాడే విధానాన్ని వివరించారు. క్షయ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు వాటి నిరోధక చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇటర్నేషనల్ లయన్స్‌క్లబ్ స్థానిక క్లబ్‌ల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. క్లబ్ ఉపాధ్యక్షుడు నల్లా శ్రీనివాసరావు, సభ్యులు పూరకిషోర్‌కుమార్, హసన్ అహ్మద్ పాల్గొని సేవలందించారు.


యలమంచిలి లక్ష్మణరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎన్నారై గోగినేని శేష శయనరావు, జేవీబీ కుమార్

ఆదర్శనీయులు యలమంచిలి లక్ష్మణరావు

ఎన్నారై గోగినేని శేష శయనరావు

గన్నవరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : వృద్ధుల పట్ల ప్రేమాభిమానాలు, ఆదరణ, ఆప్యాయతలు చూపిన యలమంచిలి లక్ష్మణరావు ఆదర్శనీయులని ఎన్నారై గోగినేని శేషశయనరావు అన్నారు. మండలంలోని చిన అవుటపల్లి పుణ్యాచారిటీస్ పుణ్యక్షేత్ర వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు, రిటైర్డ్ హార్టీకల్చర్ అడిషనల్ డైరెక్టర్ యలమంచిలి లక్ష్మణరావు 12వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోగినేని శేషశయనరావు మాట్లాడుతూ, హార్టీకల్చర్‌లో అడిషనల్ డైరెక్టర్‌గా ఉద్యోగం చేసి వృద్ధుల కోసం సేవ లందించాలనే ఆలోచన రావటం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా విశాలం తమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో వృద్ధాశ్రమాన్ని స్థాపించి సేవలం దించటం అభినందనీయమన్నారు. తొలుత యలమంచిలి లక్ష్మణరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పుణ్యాచారిటీస్ కార్యదర్శి జాస్తి విజయభూషణ్‌కుమార్ (బుజ్జి), చెరుకూరి సాయిబాబు, మొవ్వ నరేంద్ర, రవీంద్ర, రిటైర్డ్ టీచర్ ఇందిర, ఆశ్రమ వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న ఉయ్యూరు న్యాయాధికారి కె. శ్రీహరి

చట్టాలపై అవగాహన అవసరం

ఉయ్యూరు న్యాయాధికారి కె. శ్రీహరి

ఉయ్యూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : చట్టాలపై అవగాహన పెంచుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె శ్రీహరి అన్నారు. కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం మండల లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు, ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్ చేజేతులా నాశనం చేసుకోవద్దని సూచించారు. వివిధ చట్టాలు, శిక్షలను సవివరంగా తెలియజేసి, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. రూరల్ ఎస్సై కె. సురేశ్‌బాబు, కళాశాల సెక్రటరీ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ శివకుమార్, ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె గోపీచంద్, మరో అసోసియేషన్ అధ్యక్షుడు సదర్ల ప్రసాదరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మల్లవల్లికి మళ్లీ వెలుగులు

● మోడల్ పారిశ్రామిక పార్కుకు పరిశ్రమల కళ ● ప్రభుత్వ కృషితో త్వరలోనే మరిన్ని ● ప్లాట్లు పొందిన పారిశ్రామికవేత్తతో ఏపీఐఐసీ భేటీ ● 247 పరిశ్రమల స్థాపనకు పాత ధరలకే ప్లాట్ల కేటాయింపు ● వచ్చే ఆర్థిక సంవత్సరానికల్లా యూనిట్ల స్థాపనకు సన్నాహాలు ● పార్కులో యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు ● పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తల సన్నాహాలు

అమరావతి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ హయాంలో తీవ్ర నిరాదరణకు గురైన కృష్ణా జిల్లా మల్లవల్లిలోని మోడల్ ఇండస్ట్రియల్ పార్కుకు ఇప్పుడు మంచి రోజులు వచ్చాయి. ఇప్పటికే అశోక్ లేల్యాండ్ బస్ బాడీ బిల్డింగ్ ప్లాంట్ ప్రారంభంతో నవశకానికి నాంది పలకగా.. త్వరలోనే వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలతో ఈ పారిశ్రామిక పార్కు కళకళలాడనుంది. రసాయన, ప్లాస్టిక్, లోహ, ఆహార, రక్షణ, ఏరోస్పేస్.. ఇలా వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలను ఇక్కడ నెలకొల్పనున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికల్లా వందల సంఖ్యలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పి ఉత్పత్తిని ప్రారంభించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చకచకా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే మల్లవల్లి పారిశ్రామిక పార్కులో ప్లాట్లు పొందిన పారిశ్రామికవేత్తలతో ఏపీఐఐసీ జోనల్ అధికారులు సోమవారం విజయవాడలో సమావేశం నిర్వహించారు. మల్లవల్లి పారిశ్రామిక పార్క్ రివైజ్డ్ లే-అవుట్‌లోని ఫేజ్-1, ఫేజ్-2 లలో 247 మంది పారిశ్రామికవేత్తలకు వివిధ కేటగిరీల కింద పాత ధరలకే లాటరీ పద్ధతిలో మళ్లీ ప్లాట్లు కేటాయించారు. వీరిలో గతంలోనే పాట్లు పొందిన 136 మందికి 'సేమ్ పర్సన్ సేమ్ ప్లాట్' విభాగం కింద అవే పాట్లు దక్కాయి. తాజాగా ప్లాట్లు పొందిన పారిశ్రామికవేత్తలందరూ వచ్చే ఆర్థిక సంవత్సరానికల్లా పరిశ్రమలను నెలకొల్పి ఉత్పత్తులను ప్రారంభించాలని ఏపీఐఐసీ అధికారులు కోరారు.

వైసీపీ హయాంలో కక్షగట్టి వేధింపులు

సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన మల్లవల్లి పార్కులో 2019లో అప్పటి గత తెలుగుదేశం ప్రభుత్వం మొత్తం 378 మంది పారిశ్రామికవేత్తలకు ప్లాట్లు కేటాయించింది. అప్పట్లో ఎకరం రూ. 16.5 లక్షల చొప్పున రేటు నిర్ణయించింది. ప్రభుత్వ ధర ప్రకారం పూర్తిగా సొమ్ము చెల్లించి ప్లాట్లు పొందిన పారిశ్రామికవేత్తలు పరిశ్రమలను నెలకొల్పేందుకు ఉత్సాహంగా సన్నాహాలు చేసుకుంటున్న దశలో ప్రభుత్వం మారిపోయి వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ వెంటనే కక్షాపూరితంగా పారిశ్రామికవేత్తలపై టీడీపీ ముద్ర వేసి వారిని రకరకాలుగా వేధించింది. పారిశ్రామిక పార్కులో కనీసం రోడ్డు కూడా వేయనీయలేదు. పైగా పైగా టీడీపీ ప్రభుత్వం ఎకరాకు రూ. 16.5 లక్షల చొప్పున రేటు నిర్ణయిస్తే.. దానిని ఒకేసారి నాలుగు రెట్లు పెంచేసి ఎకరాకు రూ. 65 లక్షల చొప్పున చెల్లించాలని ఏపీఐఐసీ ద్వారా నోటీసులు జారీ చేయించింది. వైసీపీ సర్కారు వేధింపులు భరించలేక మల్లవల్లి పార్కులో పాట్లు పొందిన పారిశ్రామికవేత్తలంతా యూనిట్లు నెలకొల్పకుండా స్థలాలను ఖాళీగా వదిలేశారు. కొంత మంది తమకు జరిగిన అన్యాయంపై కోర్టులను ఆశ్రయించారు. దాంతో గత ఐదేళ్లూ వివాదాలతో మల్లవల్లి పారిశ్రామికపార్కు కళతప్పింది. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ పారిశ్రామిక పార్కు పరిశ్రమలతో, వేలాది ఉద్యోగులతో కళకళలాడనుంది.

క్యాబినెట్ ఆమోదంతో చకచకా పనులు

ఐదు ఏళ్ల పాటు అతీగతీ లేకుండా పడి ఉన్న ఈ పారిశ్రామిక పార్కులో సమస్యలను పరిష్కరించాలని అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఇక్కడ వీలైనంత త్వరగా పరిశ్రమలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత 378 మంది పారిశ్రామికవేత్తలకు పాత ధరల ప్రకారం.. అంటే ఎకరం రూ.16.5 లక్షలకే కేటాయించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఆ మేరకు గత ఏడాది అక్టోబరులోనే పరిశ్రమలశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. అంతేకాకుండా స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద ఈ పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 1,000 కోట్ల రుణానికి ప్రభుత్వం హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చింది. దాంతో ఏపీఐఐసీ అధికారులు మల్లవల్లి పారిశ్రామిక పార్కులో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. ఇప్పటికే రోడ్లు, విద్యుత్తు లైన్ల పనులు దాదాపు పూర్తికావచ్చాయి. దాంతో వీలైనంత త్వరగా ఇక్కడ పరిశ్రమలను నెలకొల్పేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పల్లం ప్రాంతలో ఉన్న భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న ప్లాట్లను మినహాయించి వేసిన రివైజ్ లే-అవుట్‌లో 247 ప్లాట్లను లాటరీ పద్ధతిలో పారిశ్రామికవేత్తలకు పాత ధరల ప్రకారమే కేటాయించడంతో.. ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పేందుకు పాట్లు పొందిన పారిశ్రామికవేత్తలు సన్నాహాలు చేసుకుంటున్నారు.

భూమి పూజకు సిద్ధంగా ఉన్నాం

● జీఎన్‌బీ చౌదరి, మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

ప్రభుత్వం లాటరీ పద్ధతిలో మాకు కేటాయించిన ప్లాట్లకు సంబంధించిన ఎలాట్‌మెంట్ లెటర్స్ ఇచ్చిన వెంటనే పరిశ్రమల స్థాపనకు భూమి పూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఏడాదిలోగానే అన్ని యూనిట్లను నెలకొల్పి ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. 2016లోనే 'మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్'ను స్థాపించాం. ఏపీఐఐసీ అధికారులు సోమవారం లాటరీ పద్ధతిలో కేటాయించిన 247 ప్లాట్లలో 168 ప్లాట్లు హైదరాబాద్‌కు చెందిన పారిశ్రామికవేత్తలకు లభించాయి. సేమ్ పర్సన్ సేమ్ ప్లాట్ విభాగం కింద ప్లాట్లు లభించిన 136 మంది పారిశ్రామికవేత్తల్లో 100 మంది హైదరాబాద్‌కు చెందినవారే. మల్లవల్లి పార్కులో దాదాపు రూ. 1000 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనున్నారు. 8 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అనుబంధ పరిశ్రమలతోపాటు టెస్టింగ్ లేబొరేటరీలు కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయి.



మంగళగిరి జనసేన కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు

సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

● డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓఎస్‌డీకి వినతి పత్రం

బెంజిసర్కిల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సోమవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయం వద్దకు వెళ్లి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓఎస్‌డీకి వినతి పత్రం అందజేశారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా నియమితులైన ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లైన తమను నాన్ ఇంజనీరింగ్ పనులకు వినియోగించుకుంటున్నారన్నారు. డిప్లొమా, బీటెక్ అర్హతతో నియామకం చేసి టెన్త్ విద్యార్హత ఉన్న కేడర్‌లో ఉంచి అన్యాయం చేశారన్నారు. తమకు ఇప్పటి వరకు పదోన్నతి విధానం లేదన్నారు. డిప్యూటీ సీఎం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళతామని ఓఎస్‌డీ హామీ ఇచ్చారన్నారు.

కూటమి పార్టీల వైఖరి రాష్ట్రానికి హానికరం: సీపీఎం

గవర్నర్‌పేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కూటమి పార్టీలు అనుసరిస్తున్న వైఖరి రాష్ట్రానికి హానికరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎంజీ రోడ్డులోని బాలోత్సవ్ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజవర్గాల పునర్విభజన విషయంలో టీడీపీ, జనసేన పార్టీలు తమ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై డీఎంకె చెన్నైలో ఏర్పాటు చేసిన సమావేశానికి మన రాష్ట్రం నుంచి కాకుండా దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి అన్ని పార్టీల ప్రతినిధులు ఒకే తాటిపైకి వచ్చి హాజరయ్యారని, ఇది రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తుందన్నారు. మోదీతో దోస్తీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని, టీడీపీ, జనసేన గోడపై పిల్లివాటంగా వ్యవహరిస్తున్నారన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నగర క్రీడాకారిణికి సిల్వర్ మెడల్



విజయవాడ స్పోర్ట్స్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడా ఈ నెల 16 నుంచి 22 వరకు జరిగిన 2వ ఇండియన్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్ మహిళా టీమ్ విభాగంలో భారత జట్టు సిల్వర్ మెడల్ సాధించింది. విజయవాడకు చెందిన క్రీడాకారిణి ఎస్.అనూష భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహించిందని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. అలాగే ఈ నెల 23 నుంచి 26 వరకు అక్కడే జరుగుతున్న సౌత్ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా అనూషకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఛైర్మన్ దారం నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.

ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ సూర్యదేవర



గవర్నర్‌పేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వైద్య రంగంలో విశేష సేవలందించిన డాక్టర్ సూర్యదేవర కేశవరావుబాబు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్ర వైద్య విశ్వవిద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కేశవరావుబాబు మధుమేహ చికిత్స నిపుణుడిగా పేరు గడించారు. వీఎంసీలో ఓడీపీ ప్రాజెక్టు వైద్యాధికారిగా, వీఎంసీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్‌గా, వీఎంసీ స్కూల్ హెల్త్ ప్రాజెక్టు హెల్త్ ఆఫీసర్‌గా సేవలందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నగరాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన కేశవరావు బాబును వైద్యనిపుణులు, నగర ప్రముఖులు అభినందించారు.

టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఉగాది నాడు తాళాలు

● మంత్రి కొల్లు రవీంద్ర



టిట్కో గృహాల లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గోసంఘంలోని టిట్కో ఇళ్ల లబ్ధిదారులకు ఉగాదినాడు ఇళ్ల తాళం చెవులు అందజేస్తామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం గోసంఘం వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని మంత్రి రవీంద్ర సందర్శించారు. దాతలిచ్చిన సీసీ కెమెరాలను జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్‌తో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. అక్కడున్న లబ్ధిదారులతో సమస్యలపై చర్చించారు. టిడ్కో గృహాల ప్రాజెక్టు ఆఫీసరు చిన్నోడుతో ఇళ్ల పరిస్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా టిడ్కో ప్రాంగణంలోని లబ్ధిదారులతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. లబ్ధిదారుల్లో ఇంకా ఇళ్లు తీసుకోకుండా మిగిలిపోయిన 432 మంది లబ్ధిదారులకు ఉగాది నాడు ఇళ్ల తాళాలు అందజేస్తామన్నారు. గో సంఘం, టిడ్కో సముదాయాల్లో మౌలిక వసతులు కల్పించాలని లబ్ధిదారులు అడగడంతో మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. త్వరలో గో సంఘం టిడ్కో గృహ సముదాయం వద్ద అంగన్‌వాడీ కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇళ్లకు నగదు చెల్లించిన లబ్ధిదారులు ఇళ్లు పొందకపోయినట్టయితే వారికి తిరిగి డబ్బులు చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి డబ్బుల చెల్లింపునకు ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. పక్కనే ఉన్న ఖాళీస్థలంలో జిల్లాలోని క్రీడాకారులందరికీ ఉపయోగపడేలా అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, ఇతర క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తామన్నారు. అలాగే రూ.50కోట్లతో మల్టీపర్పస్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. కాలనీలో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. టిడ్కో గృహాల ప్రాజెక్టు ఆఫీసర్ చిన్నోడు, మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, నేతలు రామారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న సభ్యులు

కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు త్వరగా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండింగ్ ఉండరాదన్నారు. డీఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించండి

ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది జిల్లా మేనేజర్, టీం లీడర్, ఆఫీస్ అసోసియేట్, ఆరోగ్య మిత్ర సీసీ డీఈవో, సిబ్బంది 17 ఏళ్ల సర్వీసుని పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ సిబ్బంది అందరినీ ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని కలెక్టర్ లక్ష్మీశకు విన్నవించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిబ్బంది తమను ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి జీఓ నెం.7లో కేటగిరి 1 డీపీవో క్యాడర్ అమలు, కనీస వేతనం అమలు చేయాలన్నారు.

రబీ ధాన్యం కొనుగోలుపై శిక్షణ

ఈ ఏడాది రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లపై ఈనెల 25 నుంచి 27 వరకు డివిజన్, మండల స్థాయిలో సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 25న మంగళవారం తిరువూరు, 26న నందిగామ, 27 విజయవాడ డివిజన్ పరిధిలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్లస్టర్ల రైతు సేవా కేంద్రాల టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు, వ్యవసాయ సహాయకులు, ఇన్‌చార్జిలు పాల్గొనాలన్నారు.

క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం...

క్షయ వ్యాధి నివారణపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందించి జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ అవగాహనపై రూపొందించిన వాల్‌పోస్టర్లను సోమవారం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. జిల్లాలో టీబీ ముక్తి పథకం ద్వారా గుర్తించిన పంచాయతీలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వైద్యాధికారులు, సిబ్బంది ప్రతి గ్రామంలోను పర్యటించి క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించడంతో పాటు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలన్నారు. డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ జె.ఉషారాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీఎంవో డాక్టర్ మోతి బాబు, డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ శోభారాణి పాల్గొన్నారు.



సీఆర్‌డీఏ కార్యాలయంలో ప్లాట్ల కేటాయింపునకు హాజరైన రైతులు

గన్నవరం రైతులకు రాజధానిలో ప్లాట్లు

వన్‌టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గవర్నర్‌పేట, లెనిన్ సెంటర్‌లోని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కార్యాలయంలో సోమవారం ఈ-లాటరీ విధానం ద్వారా గన్నవరం రైతులకు 227 రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించారు. గన్నవరం విమానాశ్రయం అభివృద్ధికి భూములిచ్చిన 99 మంది రైతులకు 227 రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించారు. వీటిలో 147 నివాస ప్లాట్లు కాగా, 80 వాణిజ్య ప్లాట్లున్నాయి. ఈ-లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రయల్‌రన్ వేసి తరువాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను నిర్వహించారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్‌డీవో) బాలసుబ్రహ్మణ్యంతో కలిసి సీఆర్‌డీఏ అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ) ఎన్.ఎస్.వి.బి వసంత నాయుడు మాట్లాడుతూ ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించటానికి ప్రత్యేకంగా జీఐఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి రుసుము వసూలు చేయబడదన్నారు. సీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీహరిరావు పేరు ఎత్తగానే మాజీ ఎమ్మెల్యేకు ఎందుకంత ఉలుకు..?

● ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో హత్యకు గురైన డాక్టర్ కోట శ్రీహరిరావు పేరెత్తగానే మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఎందుకు ఉలికిపాటుకు గురవుతున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశ్నించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య విషయమై సీబీసీఐడీకి అప్పగించాలని తాను అసెంబ్లీలో ప్రస్తావిస్తే తనకు, హత్యకు ఎలాంటి సంబంధం లేదంటూ గుమ్మడికాయ దొంగలా మాజీ ఎమ్మెల్యే భుజాలు తడుముకుంటున్నారన్నారు. అవనిగడ్డ - కోడూరు ప్రధాన రహదారి నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగించేందుకు కృషి చేస్తున్నానన్నారు. అటవీ అధికారుల పనితీరుతో సీఎం చంద్రబాబు ఆశయాలు ముందుకు సాగటం లేదని, వీరిపై తాను సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. పీసీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ ఛైర్మన్లు అయినపూడి భాను ప్రకాష్, బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

● కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ



ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలిశర్మ, అధికారులు

మచిలీపట్నం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో సమస్యలపై ప్రజలిచ్చే అర్జీలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ బాలాజీ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో సోమవారం జేసీ గీతాంజలిశర్మ, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రజలనుంచి 183 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 19,839 అర్జీలు అందాయన్నారు. వీటిలో 2,235 అర్జీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా గైర్హాజరయితే షోకాజ్ నోటీసులు జారీచేస్తామని హెచ్చరించారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చినవారిలో కొందరు అనవరంగా గొడవలు సృష్టిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఆడియోతో కూడిన సీసీ కెమెరాలను హాలులో ఏర్పాటు చేయాలని డీఆర్వో కే చంద్రశేఖరరావును కలెక్టర్ ఆదేశించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో అధికారులు, సిబ్బంది చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులను ఆరోగ్యపథకంలో చేర్పించి వారికి హెల్త్‌కార్డులు అందేలా జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పద్మారాణి, కేఆర్‌సీసీ డెప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీఎస్‌ఎవో పార్వతి, డ్వామా పీడీ శివప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, డీఎంహెచ్‌వో శర్మిష్ఠ, వ్యవసాయశాఖ జేడీ మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు 2 రోజులపాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ బాలాజీ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు.

ఏపీపీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో ఈనెల 25 నుంచి 27 వరకు జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు డీఆర్వో కే చంద్రశేఖరరావు తెలిపారు. పరీక్షల నిర్వహణపై ఏపీపీఎస్సీ, వివిధ శాఖల అధికారులతో సోమవారం ఆయన తన చాంబరులో సమీక్షించారు.

కలెక్టరేట్ వద్ద మహిళల ధర్నా

తమ డబ్బును గ్రూప్ సెక్రటరీ బ్యాంకులో జమ చేయలేదని గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం పెరికీడు వంతెన గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

పొలానికి వెళ్లనీయకుండా రుబాబు

తన పొలంలోకి వెళ్లకుండా కొందరు అడ్డుపడుతున్నారని ఘంటసాల మండలం పాపవినాశనానికి చెందిన దోనేపూడి వెంకట రవీంద్రకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్‌కు అర్జీ సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిమెంటు రోడ్డు పక్కన తమ పొలాలున్నాయని, అందులోకి వెళ్లనీయకుండా కొందరు అడ్డగిస్తున్నారన్నారు. తమ పొలాల్లోకి వెళ్లేందుకు న్యాయం చేయాలని బాధితులు కలెక్టర్‌ను కోరారు.

వినియోగదారుల హక్కులకు భరోసా

● మంత్రి నాదెండ్ల మనోహర్



అదనపు కన్స్యూమర్ ఫోరంను ప్రారంభిస్తున్న మంత్రి

విజయవాడ లీగల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కులకు రక్షణ, భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ సిటీ సివిల్ కోర్టులో వినియోగదారుల కమిషన్ రెండో అదనపు బెంచ్‌ను సోమవారం నూతన కోర్టుల బిల్డింగ్ రెండో అంతస్తులో మంత్రి మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, ఫోరం ఛైర్మన్, బెజవాడ బార్ కార్యవర్గసభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత లేని సరుకులు, కాలం చెల్లిన వస్తువులు అమ్ముతూ వినియోగదారులను మోసం చేసే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో వినియోగదారుల హక్కులకు వేదికగా ఈ అదనపు బెంచ్ పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు తగిన సమాచారంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో 1,33,736 కేసులు వినియోగదారుల ఫోరంలో నమోదు చేస్తే చాలావరకు పరిష్కరించడం జరిగిందన్నారు. వినియోగదారుల జిల్లా ఫోరంలో రూ.50లక్షల విలువ వరకు, రాష్ట్ర ఫోరంలో రూ.2కోట్ల విలువ వరకు కేసులు నమోదు చేయవచ్చన్నారు. వినియోగదారుడే రాజు అని, ప్రజలు ఎవర్నీ చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో మొదటిసారి రాష్ట్రంలో డిజిటల్ క్యాంపెయిన్‌ను స్కూల్స్, కాలేజీల్లో ప్రచారం చేస్తామన్నారు. మచిలీపట్నం వెళ్లాలంటే వినియోగదారులకు గతంలో ఇబ్బందిగా ఉండేదన్నారు. ఇప్పుడు విజయవాడలో వినియోగదారుల హక్కుల కోసం అదనపు బెంచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్‌గౌర్, విజయవాడ వినియోగదారుల అదనపు బెంచ్ ఫోరం ఛైర్మన్ సీహెచ్.కిషోర్, సభ్యులు కె.శశికళ, బెజవాడ బార్ అధ్యక్ష, కార్యదర్శులు కె.చంద్రమౌళి, అరిగెల శివరాం ప్రసాద్ (రాజా), ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్, సూరాబత్తుల మల్లేశ్వరరావు, చలసాని అజయ్‌కుమార్, బార్ మాజీ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి, వి.గురునాథం, సంపర శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

27న విజయవాడలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 27న ముస్లిం సోదరులకు విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతారని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. దీనిపై చర్చించేందుకు కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం సజావుగా జరిగేందుకు అధికారులు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, వక్ఫ్‌బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకూబ్ బాషా, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ ఖాజా మస్తాన్, మైనార్టీల ప్రతినిధులు నాగుల్‌మీరా, ఎంఎస్ బేగ్, ఫతావుల్లా, ఫిరోజ్, రఫీ, ఖాజా, సత్తార్, ఫైజాన్, షమీ, షకీల్‌తో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీ, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెప్మా గిన్నీస్ రికార్డును పొందడం అభినందనీయం

గుడివాడ, మార్చి 24(ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులను ఆన్‌లైన్‌లో అత్యధికంగా అమ్మకాలు చేపట్టడం ద్వారా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) గిన్నీస్ రికార్డును సొంతం చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. స్థానిక ప్రజావేదికలో మెప్మా సిబ్బంది, డ్వాక్రా సంఘాలను సోమవారం ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సీవోలు, ఆర్పీలు, డ్వాక్రా సంఘాల లీడర్లు , మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మెప్మా సిబ్బందిని అభినందిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల



కాంస్య పతకం సాధించిన రాష్ట్ర ఖో-ఖో జట్టు

ఖో..ఖో పోటీల్లో గుడివాడ క్రీడాకారునికి కాంస్య పతకం

గుడివాడ, మార్చి 24(ఆంధ్రజ్యోతి) : ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఖో..ఖో పోటీల్లో గుడివాడ ఖో..ఖో క్రీడాకారులు కాంస్యపతకం సాధించినట్టు ఖో..ఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మడకా ప్రసాద్, ఎం.సత్యప్రసాద్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వతేదీ వరకు ఢిల్లీ వేదికగా జరిగిన జాతీయ సివిల్ సర్వీస్ ఖో..ఖో పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున గుడివాడ క్రీడాకారులు ధనాల రాజ్‌కుమార్ పాల్గొని ప్రతిభ చూపాడన్నారు.

హుండీ ఆదాయం రూ. 3,38,167

పమిడిముక్కల: మంటాడలో అలివేలుమంగ, పద్మావతి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం హుండీ ఆదాయం రూ.3,38,167 వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మాధవీలత తెలిపారు. ఆలయంలోని తొమ్మిది హుండీలను సోమవారం పీఎన్‌వీ ప్రసాద్ పర్యవేక్షణలో లెక్కించగా 56 రోజులకు గాను రూ. 3,38,167 ఆదాయం వచ్చినట్టు తెలిపారు.

చెత్త సేకరణపై తనిఖీలు

నందివాడ: ప్రతి గ్రామంలో రోజూ ఉదయాన్నే చెత్త సేకరణపై పర్యవేక్షణ ఉంటుందని మండల పంచాయతీ విస్తరణ అధికారి అమీర్ మీర్జా బాష తెలిపారు. మండలంలోని పోలుకొండ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాలవారీగా ప్రతి గ్రామంలోనూ రోజూ ఉదయం పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేస్తున్నారా.. లేదనే వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.వి.మలకుమారి, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే రావి శోభనాద్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

రావి శోభనాద్రికి నివాళి

గుడివాడ : రాజకీయ పితామహుడు, అజాతశత్రువు మాజీ ఎమ్మెల్యే రావి శోభనాద్రి అని, గుడివాడ చరిత్రలో అయనకు ప్రత్యేక స్థానం ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ప్రజావేదికలో మాజీ ఎమ్మెల్యే రావి శోభనాద్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, సెంట్రల్ లైటింగ్, పశువుల ఆసుపత్రి నిర్మాణం, అర్బన్ బ్యాంకు అభివృద్ధి ఇలా నియోజకవర్గంలో రావి శోభనాద్రి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. మాజీ కౌన్సిలర్లు లింగం ప్రసాద్, వసంతవాడ దుర్గారావు, టీడీపీ నాయకులు రాంబాబు, చేకూరు జగన్మోహనరావు, రెడ్డిఅప్పారావు, సాంబయ్య, రాజా, పొట్లూరి రవి, అంజిరెడ్డి, ప్రభాకర్, రెడ్డి షణ్ముఖ్, జనసేన నాయకులు పేర్ని జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజాను మర్యాదపూర్వకంగా కలసిన ఏజీపీ రవి

సివిల్‌కోర్టు ఏజీపీగా రవి

పామర్రు : గుడివాడ సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా కొల్లిపల్లి రవి నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా ఉన్నతాధికారులు ఉత్వర్వులు అందించారు. రవి గుడివాడలో సినియర్‌న్యాయవాదిగా కక్షిదారులకు అనేక సేవలందించారు. తన నియామకానికి సహకరించిన పామర్రు, గుడివాడ ఎమ్మెల్యేలు వర్లకుమార్ రాజా, వెనిగండ్ల రాములను పుష్పగుచ్ఛాలందించి రవి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా వర్లకుమార్‌రాజా పేదలకు న్యాయపరమైన సేవలందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, టీడీపీ నేతలు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జ్‌గా సిద్దెల

కూచిపూడి: కృష్ణాజిల్లా మహజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) ఇంచార్జ్‌గా మొవ్వ మండలం చినముత్తేవి గ్రామానికి చెందిన సిద్దెల జయరాజును నియమిస్తూ ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మందా వెంకటేశ్వరరావు నియామక ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన మున్నంగి నాగరాజు, పేరెల్లి ఏలిషా, రుద్రపోగు సురేష్‌కు అభినందనలు తెలియజేస్తూ మహజన సోషలిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సిద్దెల జయరాజు తెలిపారు.



సిద్దెల జయరాజు

శిథిలావస్థలో వంతెనలు

● ప్రమాదమని తెలిసినా.. తప్పని ప్రయాణం ● అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై ప్రజల ఆగ్రహం



ధ్వంసమైన వంతెన చుట్టూ ఉన్న గోడలు

(ఆంధ్రజ్యోతి - కూచిపూడి): ప్రమాదకరమని తెలిసిన గత్యంతరం లేక శిథిలావస్థకు చేరిన వంతెనపైనే వాహనదారులు, ప్రజలు ప్రయాణించాల్సి వస్తుంది. దీనిపై ఈ ప్రాంత ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుపై మండిపడుతున్నారు. కాజ గ్రామంలో ఐనంపూడి డ్రెయిన్‌పై 8 దశాబ్దాలకు పూర్వం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన చుట్టూ ఉన్న గోడలు విరిగిపోవటంతోపాటుగా ప్లాట్‌ఫాం పూర్తిగా పాడైపోయింది. 15 సంవత్సరాల క్రితం అధికారులు ఈ వంతెనపై రాకపోకలు నిలుపుదల చేసి ప్రత్యామ్నాయ రాకపోకల కోసం తాత్కాలికంగా ఇనుప వంతెనను నిర్మించారు. ప్రస్తుతం ఈ వంతెన సైతం శిథిలమైంది. తేలికపాటి వాహనాలకే వంతెన ఊగిపోవటంతోపాటు ప్లాట్‌ఫామ్ రేకులు విరిగిపోయాయి. దీంతో ఈ వంతెనపై ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. మొవ్వ నుంచి జిల్లా కేంద్రమైన మచిలీపట్నం వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారిగా ఉంది. రైతులు పండించిన పంటను ఈ వంతెనపై నుంచే తరలిస్తుంటారు. ఇనుప వంతెన ప్రమాదకర స్థితికి చేరటంతో మూసి వేసిన పాత వంతెనపైనే వాహనదారులు, ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. శిథిలమైన వంతెన గురించి ఈ ప్రాంత ప్రజలు అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండాపోయింది. బారీ ప్రమాదాలు జరుగకముందే శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మూసివేసిన పాత వంతెనపైనే వాహనాల రాకపోకలు



ప్రమాదకర స్థితికి చేరిన ఇనుప వంతెన

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం

శిథిలావస్థకు చేరిన ఇనుప వంతెన మరమ్మతులకు ఆర్అండ్‌బీ నుంచి రూ. 40 లక్షల నిధులు మంజూరయ్యాయి. వంతెనపై నూతన ఇనుప రేకులను ఏర్పాటు చేసేందుకు విజయవాడలో ఆర్డర్ ఇచ్చిఉన్నాం. వారం లోగా ఇనుప వంతెనపై పాడైన ఇనుప రేకులను తొలగించి, నూతన ఇనుప రేకులను ఏర్పాటు చేస్తాం.

సురేష్ బాబు ఆర్అండ్‌బీ జేఈ

ఒరిగిన విద్యుత్ స్తంభానికి మరమ్మతులు

తోట్లవల్లూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఐలూరు గ్రామం వద్ద పంట పొలంలో కరెంటు లైన్ బాగుపడింది. 'ఒరిగిన కరెంటు స్తంభం' శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు మండల విద్యుత్ ఏఈ దేవదాసు స్పందించారు. వెంటనే ప్రక్క గ్రామాల సిబ్బందిని కూడా పిలిచి ఒరిగిన స్తంభాన్ని నిలబెట్టారు. అలాగే సిగింల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పిచ్చి కాడ తొలగించి శుభ్రపరిచారు. తమ దృష్టికి ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు ఏఈ దేవదాసు తెలిపారు.



కరెంటు స్తంభాన్ని నిలబెడుతున్న సిబ్బంది

పౌష్టికాహార కిట్ల పంపిణీ

గుడివాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రాంతీయ ప్రభుత్వఆస్పత్రిలో టీబీ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. తొలుత ర్యాలీని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టీబీ బాధితులకు పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఆస్పత్రి వైద్యులు కృష్ణదొర, అనూరాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్: మోటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ దీప తెలిపారు. పీహెచ్‌సీ తరపున గుడ్లు, పౌష్టికాహారం, మందులను అందజేశారు.

పెదపారుపూడి: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని సోమవారం వెంట్రప్రగడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.వి.ఆర్.సందీప్ మాట్లాడుతూ టీబీ రోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ఉచితంగా మందులు అందిస్తుందని వివరించారు. సూపర్‌వైజర్ నగేష్, డీఆర్ రాజేశ్వరి, పద్మలత, శ్రీనివాసరావు, పద్మావతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి కాలనీలో ప్రజలకు ఇంటింటికి పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీరు అందించే బాధ్యత తమదేనని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక శ్రీకాళహస్తికాలనీలో సోమవారం ఉదయం ఆయన పర్యటించారు. స్థానిక ప్రజలు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్య విధానాలతో పైపులైన్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పాడైన పైపులైన్లకు మరమ్మతు పనులను ముమ్మరంగా చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పైపులైన్లలో నీటి సరఫరా ట్రయల్స్ జరుగుతున్నాయని వివరించారు. మరో నెలరోజుల్లో ప్రతి ఇంటికి వ్యక్తిగత తాగునీటి కనెక్షన్లు ఇచ్చే ప్రక్రియ మొదలవుతుందని ఆయన తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న గుడివాడ హెడ్ వాటర్ వర్క్సును గాడిలో పెడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు నీటి సమస్య లేకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.వై.విష్ణు ప్రసాద్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు వాసు మురళీ, ఆర్ఐ నాగబాబు, టీడీపీ నాయకులు సమ్మెట బ్రహ్మాజీ, పంద్రాజు సాంబయ్య, ఉంగరాల మురళీ, వడ్లాని పిచ్చయ్య, దుడ్డు రవి, మండల పరిషత్, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు తమ సమస్యలు విన్నవిస్తున్న గ్రామస్థులు

అభివృద్ధికి సమష్టిగా ముందుకు సాగుదాం

● ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా

పామర్రు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధి సాధనకు మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు సమష్టి నిర్ణయాలతో ముందుకుసాగుతానని పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన నియోజకవర్గ టీడీపీ సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన ఎనిమిదినెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. పార్టీకి అంకిత భావంతో సేవలందించిన గ్రామస్థాయి నేతలతోపాటు, మండలస్థాయి నేతలకు త్వరలోనే భర్తీకానున్న నామినేటెడ్ పదవుల్లో సముచితస్థానం కల్పిస్తామన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై చర్చించారు. భవిష్యత్తులో కూటమి నేతలు ఏవిధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై దిశా నిర్దేశం చేశారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తాడిశెట్టి నరేష్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల సంక్షేమం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కమ్మ, కాపు, ఆర్యవైశ్య కార్పొరేషన్ల ద్వారా అమలేస్తున్న పథకాలు సద్వినియోగంచేసుకునేలా గ్రామాల్లో పేదలను ప్రోత్సహించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కృష్ణాడెల్టా వైస్‌చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, పామర్రు మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్రా, గొట్టిపాటి లక్ష్మీదాసు, ఐదు మండలాలకు చెందిన మండలపార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా

నాణ్యమైన విద్యాబోధన అవసరం

●వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.రామ్‌జీ



సమావేశంలో మాట్లాడుతున్న విసి కె.రామ్‌జీ

గుడ్లవల్లేరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఫార్మా రంగంలోనూ విద్యార్థులకు అధ్యాపకులు వినూత్నద్ధతుల్లో నాణ్యమైన విద్యాబోధనను అందించాలని కృష్ణా విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.రామ్‌జీ అన్నారు. సోమవారం గుడ్లవల్లేరులో వి.వి.ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల 15వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామ్‌జీ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో పూర్తిస్థాయిలో విద్యాభ్యాసనపై దృష్టి సారించాలన్నారు. కళాశాలలో విజయాలు సాధించిన విద్యార్థులు తమ విజయ రహస్యాలను తమ జూనియర్స్‌కి వివరించాలన్నారు. పి.తన్మయి, రోహిణీ ప్రియలు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. తొలుతగా కె.రమ్‌జీ తొలుతగా జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. కళాశాల పూర్వ విద్యార్థి ఎస్.సాయినాథ్ జ్ఞాపకార్థం వారి తల్లితండ్రులు ఏర్పాటుచేసిన ఫార్మసీ మూడు, నాలుగేళ్ల అకాడమిక్ టాపర్ ఎం.నవితకు రూ. 10000 నగదు బహుమతి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అకాడమిక్ టాపర్స్‌కు, సాంస్కృతిక, క్రీడల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అలానే కళాశాల అధ్యాపకులు పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ సాధించిన డాక్టర్ వి.రజని, ఎ.సాయిధాత్రీలను కళాశాల యాజమాన్యం సన్మానించింది. అనంతరం వీసీ రామ్‌జీని సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ వి.సుబ్బారావు, కార్యదర్శి వి.రామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, అధ్యాపకులు డాక్టర్ ఎస్‌కె.అమీనా, డాక్టర్ రవీష, టి.ప్రశాంతి, టి.బాలకృష్ణ, బి.సత్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

గుడివాడ, మార్చి 24(ఆంధ్రజ్యోతి) : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలు ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతిక అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. సోమవారం రాత్రి స్థానిక నైజాంపేటలోని నూర్ మసీదులో రంజాన్‌మాస ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు ఇబ్రహీం, సర్కార్, జబీన్, మౌలాలి, రఫీ, మున్వర్, నూర్, కరీముల్లా, సయ్యద్ గఫార్, రబ్బాని, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

గుడివాడ : సీఎంసహాయనిధి నుంచి గుడివాడ నియోజకవర్గానికి చెందిన 28మందికి రూ.18.89లక్షల విలువ గల చెక్కులను సోమవారం స్థానిక ప్రజావేదికలో టీడీపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేకూరు జగన్మోహనరావు, రాంబాబు, లింగం ప్రసాద్, సాంబయ్య, రాజా, రవి. అంజిరెడ్డి, దుర్గారావు, ప్రభాకర్, జనసేన నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పీ4 సర్వే

పెదపారుపూడి : పెదపారుపూడి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సోమవారం పీ4 గ్రామసభలు నిర్వహించామని ఈవోపీఆర్‌డీ వంగా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభించిన పీ4 సర్వే 18వ తేదీకల్లా ముగిసిందన్నారు. సర్వేలో నిరుపేదలుగా గుర్తించిన కుటుంబాల జాబితాలు గ్రామసభల దృష్టికి తెచ్చి ఆమోదాలు తీసుకున్నామన్నారు. మండలంలోని ఈదుల మద్దాలి , గురువిందపల్లి గ్రామసభలలో స్వయంగా పాల్గొన్నామని ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

పెదపారుపూడి: ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద మంజూరైన నిధుల నుంచి గురువిందగుంట గ్రామంలో కొనసాగుతున్న వివిధ పనులను ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి సోమవారం పరిశీలించారు. రూ.18.35 లక్షల నిధులతో పనులను చేపట్టామన్నారు. మంజూరైన నిధులతో చేపట్టిన మంచినీటి బోరు, రోడ్ల మరమ్మతు పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వంగా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎం.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి వసతి కల్పించాలని ధర్నా

గుడివాడ రూరల్ : గుడివాడ రూరల్ మండలం, శ్రీకాళహస్తీకాలనీలో గత రెండు దశాబ్దాల కాలం నుంచి ప్రభుత్వం కనీస వసతులు లేకుండా కాలయాపన చేస్తుందని సీపీఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి విమర్శించారు. సోమవారం శ్రీకాళహస్తీ కాలనీలో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రెండు దశాబ్దాల నుంచి ప్రజలకు కనీస తాగునీటి వసతి లేదని విమర్శించారు. సీపీఎం నాయకులు కొండ, ఎల్.సురేంద్ర, భూబమ్మ పాల్గొన్నారు.

కార్డుదారులకు ఈ-కేవైసీ నమోదు తప్పనిసరి

గుడివాడ రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గుడివాడ మండలంలో 10,115 రేషన్ కార్డులకు ఈ-కేవైసీ నమోదు కాలేదని తహసీల్దార్ రామకోటేశ్వరరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీలోపు పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలన్నారు. రేషన్‌కార్డు ఉన్న వారందరూ త్వరితగతిన ఈ-పాస్ మిషన్‌లో త్వరితగతిన వేలిముద్రలు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఆయా రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి కుటుంబసభ్యులు మొత్తం నమోదు చేయించుకోవాలని తెలిపారు. అలాకాని యెడల రేషన్ ఆపటం జరుగుతుందన్నారు. వేసవికాలం వస్తున్నందున మండలంలో కార్యదర్శులు, వీఆర్వోలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలోమాట్లాడుతున్న తహసీల్దార్ రామకోటేశ్వరరావు

సాగుభూములకు పట్టాలివ్వాలని వినతి



మస్తాన్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నేతలు

కూచిపూడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): భట్లపెనుమర్రు దళితవాసులు ఎంతో కాలం నుంచి సాగు చేస్తున్న డొక్క పోరంబోకు భూములకు సాగు పట్టాలు మంజూరు చేయాలని సీపీఎ నేతలు మొవ్వ తహసీల్దార్ కె.మస్తాన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. 11 గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నేతలు గ్రామస్థులతో కలసి ఆయా గ్రామ సచివాలయాల్లో వినతీపత్రాలు అందజేశారు. నిడుమోలు, చినముత్తేవి, ఆవిరిపూడి, పెదపూడి, కోసూరు, పద్దారాయుడుతోట, మొవ్వ, వీరాయిలంక తదిరత గ్రామాల్లోని అధికారులకు వినతులు అందించారు. ఈ కార్యక్రమాల్లో శీలం నారాయణరావు, ఉప్పలపు వెంకటాద్రి, కాకి రాజశేఖర్, కొడాలి శ్రీనివాసరావు, మద్దుల బసవయ్య, బత్తిన రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మచిలీపట్నం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విద్యుత్ మీటర్ రీడర్లు సోమవారం కలెక్టరేట్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. నాయకులు సిహెచ్. రావు, పి.పవన్, డి.మణిపాల్, విద్యుత్ రీడర్లు పాల్గొన్నారు. ఐటీఐ అర్హత ఉన్న వారిని సబ్ స్టేషన్లలో షిఫ్టు ఆపరేటర్లుగా నియమించాలని, నూతనంగా ఏర్పడిన సర్కిల్ ఆఫీసుల్లో మీటర్ రీడర్లను కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించాలని, రీడింగ్ చార్జీలు పెంచాలని కలెక్టర్‌ను కోరారు.



నిత్యాన్నదానానికి చెక్కు అందజేస్తున్న మాలెంపాటి రామకృష్ణయ్య

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వెండి ఆభరణాలు

● నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

మోపిదేవి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి చెన్నైకు చెందిన బి.రంగ రామానుజం రూ.1.20 లక్షల విలువ గల వెండి వస్తువులను సమర్పించారు. కుటుంబసమేతంగా సోమవారం ఆలయానికి విచ్చేసి 440 గ్రాముల వెండి శఠారి, 532 గ్రాముల వేలాయుధం, 125 గ్రాముల వెండి బిందెలను ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావుకు అందజేశారు. ఆలయ ఉద్యోగులు దాతలను శేషవస్త్రాలో సత్కరించి ప్రసాదాలు అందించారు. విజయవాడకు చెందిన మాలెంపాటి రామకృష్ణయ్య - సీతాలక్ష్మి దంపతులు స్వామివారి శాశ్వత అన్నదాన పథకానికి లక్ష రూపాయల విరాళం ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావుకు అందజేశారు.



వెండి ఆభరణాలు అందజేస్తున్న రంగరామానుజం



అపరాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ కార్యదర్శి తోట కృష్ణారావు, రైతులు

చల్లపల్లిలో అపరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

చల్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో చల్లపల్లి సొసైటీలో అపరాల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. సొసైటీ కార్యదర్శి తోట కృష్ణారావు రైతులు, సిబ్బందితో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెసలు మద్దతు ధర క్వింటాకు రూ.8682, మినుములు మద్దతు ధర రూ.7400గా నిర్ణయించారు. 12 శాతం తేమ, ఇతర వ్యర్థ పదార్థాలు రెండు శాతం, ఇతర పంట గింజలు మూడు శాతం, దెబ్బతిన్న గింజలు మూడు శాతం, పాక్షికంగా దెబ్బతిన్న రంగుమారిన, విరిగిన గింజలు నాలుగు శాతం, ముతక, పూర్తిగా తయారు కాని గింజలు మూడుశాతం, పురుగుపట్టిన గింజలు నాలుగు శాతంగా నిర్ణయించటం జరిగిందన్నారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ప్రభుత్వ మద్ధతు ధర ఇవ్వటం జరుగుతుందని సొసైటీ కార్యదర్శి కృష్ణారావు తెలిపారు. రైతులు వేముల సాయిబాబు, కిషోర్‌లు పాల్గొన్నారు.



తపసిపూడి వద్ద బోల్తా కొట్టిన ఆటో, మృతి చెందిన ఆటో డ్రైవర్ అభిలాష్



అవనిగడ్డలో రెండు బైక్‌లు ఢీకొని తీవ్రంగా గాయపడిన నాగ బాజీబాబు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి, ఏడుగురికి గాయాలు

మచిలీపట్నం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : తపసిపూడి వద్ద సోమవారం మధ్యాహ్నం ఆటో బోల్తా పడటంతో డ్రైవర్ మృతి చెందాడు. ఆటోలో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. మచిలీపట్నం గుమాస్తా కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ అభిలాష్ ఆరుగురు స్నేహితులతో కలిసి మంగినపూడి బీచ్‌కు వెళ్లారు. సముద్ర స్నానం అనంతరం తిరిగి వస్తుండగా కుక్క అడ్డురావడంతో తపసిపూడి వద్ద ఆటో బోల్తా కొట్టింది. ఆటో డ్రైవర్ మరసకట్ల అభిలాష్ (27) అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన పెద్దిబోయిన అభయాంజనేయులు, నూతి మనోజ్‌కుమార్, ముక్కు అరవిందబాబు, నాంపల్లి కుమారసాయి, పరసా హేమంత్‌కుమార్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నాంపల్లి సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

అవనిగడ్డ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డ సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. నాగాయలంకకు చెందిన కిరాణా వ్యాపారి నాగ బాజీబాబు బైక్‌పై అవనిగడ్డ నుంచి వెళ్తుండగా, నాగాయలంక నుంచి అవనిగడ్డ వైపు వెళ్తున్న మెడికల్ రిప్రజెంటేటివ్ అన్నపరెడ్డి గోపాల్ బైక్ పరస్పరం ఢీకొన్నాయి. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయాలైన నాగబాజీబాబుకు అవనిగడ్డ ఏరియా ఆసుపత్రి వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం విజయవాడ పంపించారు. విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నాగబాజీబాబు చికిత్స పొందుతున్నాడు. అన్నపరెడ్డి గోపాల్‌కు అవనిగడ్డ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

మేనమామపై మేనల్లుడు కత్తితో దాడి

మోపిదేవి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : బైక్ ఇవ్వలేదని మేనమామపై మేనల్లుడు కత్తితో దాడి చేసిన ఘటన పెదకళ్లేపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. కంచర్లపల్లి వెంకటేశ్వరరావును అతని మేనల్లుడు అరజా రాహుల్ బయటకు వెళ్లి వస్తాను..మోటార్ బైక్ ఇవ్వమని అడిగాడు. వెంకటేశ్వరరావు మోటార్ సైకిల్ ఇవ్వడానికి నిరాకరించడంతో ఆగ్రహానికి గురైన రాహుల్ సమీపంలో ఉన్న కత్తితో దాడి చేశాడు తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వరరావును 108 అంబులెన్స్‌లో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మోపిదేవి పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.



లైన్‌మెన్‌కు విద్యుదాఘాతం

పెడన రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : పెనుమల్లి గ్రామంలో లైన్‌మెన్ ధరావతు గోపాలరావు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు సోమవారం ఉదయం గ్రామంలో పని చేస్తున్న సమయంలో విద్యుదాఘాతానికి గురై కుడి కాలు, ఎడమ చేయి ప్రమాదంలో కాలిపోయాయి. స్థానికులు గోపాలరావును మచిలీపట్నం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఏఈ పోలగాని కొండలరావు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి పంపించారు.



మహేంద్ర భాస్కర్‌కు నివాళులర్పిస్తున్న మండలి

బీజేపీ నాయకురాలు రమాదేవికి పతీ వియోగం

● మహేంద్ర భాస్కర్ మృతి

నాగాయలంక, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ నాయకురాలు భోగాది రమాదేవికి పతీ వియోగం కలిగింది. ఆమె భర్త, బీజేపీ నేత భోగాది మహేంద్ర భాస్కర్ (80) ఆదివారం రాత్రి స్వగృహంలో మృతి చెందారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పర్రచివర వెళ్లి మహేంద్ర భాస్కర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. భావదేవరపల్లి సర్పంచ్ ఉదయభాస్కర్, కూటమి నాయకులు నివాళులర్పించారు.

చల్లపల్లి మండల పరిషత్ సమావేశం నేడు

చల్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం గం.2.30లకు జరుగుతుందని ఎంపీడీవో ఎ.వి.రమణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వశాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నాగాయలంక, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మరమ్మతుల కారణంగా పెదపాలెం, ఏటిమొగ, చిన కమ్మవారిపాలెం, పెదకమ్మవారిపాలెం, గుల్లలమోద, ఎదురుమొండి, బ్రహ్మయ్యగారిమూల, జింకపాలెం, ఏసుపురం, నాచుగుంట, ఈలచెట్లదిబ్బ గ్రామాలకు మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.



నీటి సంఘాల ప్రతినిధులను సన్మానిస్తున్న బుద్ధప్రసాద్

ఇరిగేషన్, డ్రైనేజీ, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం

అవనిగడ్డ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇరిగేషన్, డ్రైనేజీ, వ్యవసాయ రంగాలకు ప్రాధానత ఎమ్మెల్యే మం డలి బుద్ధప్రసాద్ అన్నారు. పులిగడ్డలోని ఇరిగేషన్ అతిథిగృహం వద్ద ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.11 కోట్లతో పంట కాల్వలు, పంటకాలువ గేట్లు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రూ.కోటి 10 లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్టును పూర్తి స్థాయిలో ఆధునీకరిస్తున్నామన్నారు. అవుట్ ఫాల్ స్లూయిస్‌లను పునర్నిర్మించేందుకు రూ.38 కోట్లతో ప్రతిపాదనలు నాబార్డుకు పంపించామన్నారు. త్వరలోనే అవుట్ ఫాల్ స్లూయిస్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని బుద్ధప్రసాద్ సూచించారు. ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్లు అయిన పూడి భాను ప్రకాష్, బండ్రెడ్డి నాగ మల్లిఖార్జునరావు, ఇరిగేషన్ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ డీఈ బాబు నాయక్, మచిలీపట్నం ఇరిగేషన్ ఈఈ వీరాంజనేయులు, అవనిగడ్డ డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఏఈలు పి.చిరంజీవి, వి.రామ్ కుమార్, పి.రవితేజ, ప్రసాద్, విజయ్, పలు సాగునీటి సంఘాల అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డు

పెడన, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కోటి సభ్యత్వాల నమోదుతో టీడీపీ రికార్డు సృష్టించిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెడన నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశం టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగింది. యక్కల శ్యామలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ఒక ప్రాంతీయ పార్టీ కోటి సభ్యత్వాలు కలిగి ఉండటం ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. 100 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకునే కార్యకర్తకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించిన ఘనత టీడీపీదేనన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెడన నియోజకవర్గంలో 41వేల సభ్యత్వాలు చేర్పించామన్నారు. సాధికార సారధుల నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన నాయకులకు సూచించారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు సారధులను నియమించడం జరుగుతుందని, ఆ 60 మంది ఓటర్ల బాగోగులు చూసుకుంటారని ఆయన పేర్కొన్నారు. సూర్యఘర్ పథకం ప్రతి ఇంటికి అమలయ్యేలా నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు. చేనేత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లానని, ఆమె పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని కృష్ణప్రసాద్ తెలిపారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ, టీడీపీ గతంలో ప్రవేశపెట్టిన 12 సంక్షేమ పథకాలను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. రద్దు చేసిన పింఛన్లను పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అర్జా వెంకటనగేష్, శలపాటి ప్రసాద్, బొర్రా కాశీవిశ్వేశ్వరరావు, కూనపరెడ్డి వీరబాబు, అబ్దుల్ ఖయూం, గోపీ నాగబాబు, పోతన స్వామి, కట్టా మునీశ్వరరావు, పరసా రాంబాబు, అన్నం హరి రామకృష్ణ, చిల్లిముంత ప్రవీణ్, కూనసాని చిన్నా తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ కార్డులను పార్టీ నాయకులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్)



క్యాంపస్ సెలక్షన్‌లో ఉద్యోగాలు పొందిన వాసవీ ఇంజనీరింగ్ విద్యార్థులు

వాసవీ విద్యార్థులు 35 మందికి ఉద్యోగాలు

పెడన రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాల నాల్గో సంవత్సరం బీటెక్ విద్యార్థులకు గ్లోబల్ లాజిక్ (హైదరాబాదు)నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 35 మంది విద్యార్థులు రూ.2.22 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బీఆర్ఎస్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనమని కళాశాల పాలకవర్గ చైర్మన్ గుడివాడ ప్రసాద్ అన్నారు. కార్యదర్శి తాడేపల్లి మెహర్‌బాబా, కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు, డైరక్టర్లు దొనపాటి బాబా, శిక్షణ, ఉపాధి విభాగాధిపతి డి.ఆదిత్య విద్యార్థులను అభినందించారు.



విలేజ్ సర్వేయర్ల సంఘం కార్యవర్గం

మచిలీపట్నం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విలేజ్ సర్వేయర్ల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక తాళ్ళపాలెం-1 సచివాలయంలో సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా తాళ్ళపాలెం-1 విలేజ్ సర్వేయర్ గరికముక్కు రము, ఉపాధ్యక్షురాలిగా జి. సౌందర్య (ఆకునూరు), కార్యదర్శిగా గుమ్మడి కోటేశ్వరరావు (డోకిపర్రు), జాయింట్ సెక్రటరీగా కృష్ణచైతన్య (సాతులూరు), కోశాధికారిగా కృష్ణమోహన్ (జమీగొల్వేపల్లి), స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా బొమ్ము లక్ష్మణరావు (వి.కొత్తపాలెం), మహిళా సెక్రటరీగా ఎస్. భాను ఎన్నికయ్యారు. స్టేట్ సెక్రటరీగా సూరంపల్లి గ్రామానికి చెందిన ఎం. మనోజ్‌ను ఎన్నుకున్నారు.

వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.14.75 లక్షలు

మచిలీపట్నం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : బచ్చుపేటలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం, మల్లేశ్వరస్వామి ఆలయంలోని హుండీల కానుకలు సోమవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సమ్మెట అంజనేయ స్వామి ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ముత్తేవి రవికాంత్, ఉపతనిఖీ అధికారి కె. శ్రీనివాసరావు, పోలీసులు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది సమక్షంలో కానుకలను భక్తులు లెక్కించారు. గరుడ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. 14 నెలలకు వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.14,75,562, మల్లేశ్వర స్వామి ఆలయానికి రూ. 3,10,088 వచ్చినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు.

వృక్షాలను నరికే వారిపై చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ డీకే బాలాజీని కలిసి వినతిపత్రం అందజేస్తున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు

చల్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లిలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా వృక్షాలను నరికి వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సోమవారం కలెక్టర్ డీకే బాలాజీని కలిసి వినతిపత్రం అందజేశారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా 30 వేల మొక్కలు నాటామనీ, పెరిగిన మొక్కలను నరికి వేస్తుండటం పట్ల ఆవేదన తెలిపారు. ప్రధాన రహదారులు మినహా అంతర్గత రహదారులపై భారీ వాహనాలు తిరగకుండా నిషేధం విధించాలని కోరారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో స్వచ్ఛ కార్యకర్తలు ప్రాతూరి శాస్త్రి, డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య, బృందావన్, నరసింహారావు, ప్రసాద్, కస్తూరి శ్రీను, లక్ష్మణరావు తదితరులు కలిశారు.

ప్రారంభ దశలో గుర్తిస్తే ఫైలేరియా నుంచి ఉపశమనం

పెడన, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఫైలేరియను ప్రారంభ దశలోనే గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని జిల్లా మలేరియా అధికారి రామారావు అన్నారు. పెడన పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ఉపశమన కిట్లు పంపిణీ చేశారు. రామారావు మాట్లాడుతూ, ఆహారం విషయంలో కూడా వ్యాధిగ్రస్తులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సబ్ యూనిట్ అధికారి పామర్తి మురళి, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ తమ్మన హిమపద్మజ, పీహెచ్‌సీ వైద్యాధికారి వీణాదేవి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

దళితవాడల్లో సమస్యలు పరిష్కరించాలి

ఘంటసాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నేతలు సోమవారం అధికారులకు వినతిపత్రాలు అం దజేశారు. కొత్తపల్లి దళితవాడలో శ్మశానానికి భూమి లేదని, అంబేద్కర్ నగర్‌లో శ్మశానవాటిక లేక మృతదేహాలను డ్రెయిన్ ప్రక్కనే ఖననం చేస్తున్నారని, ఎకరం భూమి అయినా కొనుగోలు చేసి శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరారు. ఘంటసాల అంబేద్కర్ నగర్‌లో వాటర్ ట్యాంక్ ప్రారంభించకపోవటంతో మం చినీళ్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, ఎంపీడీవో డి.సుబ్బారావులకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. మేడంకి వెంకటేశ్వరరావు, వాకా రామచంద్రరావు, భలే రమేష్, భలే కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విజ్ఞాన విహార్ పాఠశాలలో ఆర్వో ప్లాంట్

అవనిగడ్డ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డకు చెందిన విజ్ఞాన విహార్ పాఠశాలలో జయప్రద ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన 250 లీటర్ల ఆర్వో ప్లాంట్, ప్యూరిఫైర్ వాటర్ డిస్పెన్సర్ల ఏర్పాటు చేయగా, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. రవితేజ మాట్లాడుతూ పాఠశాలలో విద్యతోపాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా కీలకమని, జయప్రద ఫౌండేషన్ విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావటం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ నాగ సూర్యతేజ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తుంగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

నాగాయలంక, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : నాగాయలంక రెండో వార్డుకి చెందిన నాగిడి పుల్లయ్య (72) సోమవారం అనారోగ్యంతో చనిపోయారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆయన నేత్రాలను దానం చేశారు. విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి డాక్టర్ సాయి, సిబ్బంది నాగాయలంక వచ్చి నేత్రాలు సేకరించారు. తలశిల రఘుశేఖర్ పర్యవేక్షించారు.

ముందు జాగ్రత్తతో క్షయ దూరం

మచిలీపట్నం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : క్షయ సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం. శర్మిష్ట అన్నారు. క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ర్యాలీని ఆమె ఊపి ప్రారంభించారు. జిల్లా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు. **చల్లపల్లి** : పొగాకు ఉత్పత్తులకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని కస్తూర్బా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ అన్నారు. చల్లపల్లి టీబీ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సుమా చౌదరి, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ఉమామహేష్, డాక్టర్ శైలజ, డాక్టర్ వంశీపవన్, జి.లలిత, పి.రాజేష్, కమల, టి.రతన్‌సింగ్, పురిటిగడ్డ పీహెచ్‌సీ సీహెచ్‌వో సుమతి, ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.**ఘంటసాల** : అవగాహన కలిగి ఉంటే క్షయ దరిచేరదని ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సిలో రోగులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. క్షయ నివారణకు కృషి చేస్తామని రోగులు, వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. వైద్యులు వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్లు, శివకృష్ణ, కాగిత పూర్ణచంద్రరావు, ఏఎన్ఎంలు, ఫార్మసీ అధికారి కృష్ణ పాల్గొన్నారు. **అవనిగడ్డ** : సరైన చికిత్సతో క్షయ నుంచి ఉపశమనం పొందవచ్చునని ఏరియా ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ సురేంద్ర పేర్కొన్నారు. అవనిగడ్డ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ శ్రావణి, డాక్టర్ సుమంత్, హెల్త్ సూపర్‌వైజర్ తారక రామారావు, సిస్టర్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ మూర్తి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ శర్మిష్ట

హోం మంత్రి అనిత పుట్టినరోజు వేడుకలు

అవనిగడ్డ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : హోం మంత్రి వంగలపూడి అనిత పుట్టిన రోజు వేడుకలను టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు నేతృత్వంలో మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, విశ్వనాథపల్లి పాప, నాయకులు బండే శ్రీనివాసరావు, దాసినేని శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్, కోట సాయి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్పీటీసీ దంపతుల సాయం

చల్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఆదరణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు జడ్పీటీసీ సభ్యురాలు రాజుల పాటి కళ్యాణి..శివప్రసాద్ దంపతులు అన్నదానం చేశారు. పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రూ.10 వేల విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. పండు, మణి, భద్రి తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహనరావు వారిని అభినందించారు.